VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

4 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. 203 A

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 17 అక్టోబరు 1962 • బుధవారం | సంచిక 191

'విశాలాంధ్ర' పత్రిక
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28.00 ...	30.00
ఆరు మాసాలు ...	14.00 ...	15.00
మూడు మాసాలు ...	7.00 ...	7.75
ఒక మాసం ...	2.40 ...	2.60

మా స్టాకిస్టులుగా నుండుటకు మీకిష్టమేనా ?

'ఆహారధాన్యాలటోకువర్తకాన్ని ప్రభుత్వంస్వాధీనపరచుకోవాలి'

$3\frac{1}{2}$ లక్షల ప్రజల సంతకాలతో కేరళ కమ్యూనిస్టు తదితర ప్రజా సంస్థల మహాజరు

ధరలస్థిరీకరణకై తక్షణ చర్యలు తీసుకోవాలని రాయబారం

తిరువనంతపురం, అక్టోబరు 16

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని కేంద్ర ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని, రోజురోజుకు పెరిగిపోతున్న అధిక ధరలను స్థిరీకరించి, చౌక డిపోలద్వారా వారం వారం కుటుంబానికి సరిపడే బియ్యం సరఫరాచేయాలనికోరుతూ నేడు కేరళ కమ్యూనిస్టు పార్టీ, ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, కిసాన్‌సభల తరఫున $3\frac{1}{2}$ లక్షలమంది సంతకాలతో ప్రభుత్వానికి ఒక మహజరు సమర్పించారు.

మహజరు సమర్పించడానికి ముఖ్యమంత్రి శ్రీ శంకర్ వద్దకు వెళ్లిన రాయబార వర్గానికి రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అయ్యతిమోహన్ నాయకత్వం వహించారు. బియ్యం, కిర్సనాయిలు, వంటచెరకు, తదితర సరకులపై అమ్మకంపన్ను రద్దు చేయాలని ఈ మహజరులో కోరారు. ఇతర జీవితావసర వస్తువుల ధరలనుకూడా స్థిరీకరించాలని వీరు కోరారు.

ధరల స్థిరీకరణ కోరుతూ రాష్ట్రమంతటా పెద్దయెత్తున సభలు, సంతకాల సేకరణవుద్యమం జరిగినతరువాత తమ ఆందోళన కార్యక్రమంలో తుది భాగంగా ఈ రాయబారం వెళ్ళారు.

ఆహార పదార్థాల కల్తీ నిరోధకచట్టం మార్పుచేయాలని స్థానిక వర్తకుల విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 15

ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టంవలన వస్తున్న సమస్యలను పరిష్కరించటానికి రాష్ట్ర స్థాయిలో ఒక గోష్ఠిని ఏర్పాటు చేయమని కోరుతూ విజయవాడ కాఫీ అండ్ కిరాణా వర్తకసంఘ ప్రతినిధివర్గంవారు ఇటీవల ఇప్పటి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని కలుసుకొని విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

ఆహార కల్తీ నిరోధకచట్టం వలన చిల్లర వ్యాపారస్తులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు.

విషపురంగులతో చేసిన మిఠాయిలు

పూనాలో జరిగిన సంఘటన

పూనా, అక్టోబరు 15

విషపూరితమైన, నిషిద్ధమైన రంగులు కలిపిన మిఠాయిలను ఇక్కడ కొందరు స్కూలు పిల్లలు తినడంవలన వారందరికీ డోకులు పట్టుకున్నాయి. వెంటనే వారిని ఆస్పత్రిలో చేర్చారు. చికిత్సానంతరం వారందరూ కులాసాగా వున్నారు. ఆరోగ్యశాఖాధికారులు ఆ మిఠాయి దుకాణాన్ని సోదాచేసి మిఠాయిలను ముడిసరుకులను స్వాధీనం చేసుకున్నారు.

బెన్ బెల్లాకు కెన్నెడీ స్వాగతం

వాషింగ్టన్, అక్టోబరు 15

అల్జీరియా ప్రధాని బెన్ బెల్లాకు అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడు అధ్యక్షభవనంవద్ద స్వాగతం చెప్పారు.

జాతీయ స్వాతంత్ర్యాన్ని ప్రపంచ శాంతిని కాపాడు కోవాలనే వాంఛ ఉభయదేశాలకు ఉందని కెన్నెడీ బెన్ బెల్లాతో అన్నారు. ఆహ్వాన సందర్భంగా జక్కాని పైనికోత్సవం జరిగింది. విమానాశ్రయంవద్ద గాక, అధ్యక్ష భవనంవద్ద రెండు ఫిరంగులు కాల్పులతో స్వాగతం చెప్పారు. బెన్ బెల్లా నిన్న ఇక్కడికి వచ్చారు.

టర్కీలో ఖైదీల నిరశనవ్రతం

ఇస్తాన్‌బుల్, అక్టోబరు 16

తమను విడుదల చేయాలని కోరుతూ యిక్కడికి సమీపంలోని ఉస్కుదార్ జైలులో 500 మంది ఖైదీలు నిన్నటినుండి నిరశనవ్రతం ప్రారంభించారు.

వారు తమను చూడవచ్చిన బంధువుల్ని, స్నేహితుల్ని కూడా చూడ నిరాకరించుతున్నారు.

త్వరలో విడుదల కానున్న రాజకీయ ఖైదీలకన్నా తాము ఎక్కువ నేరాలేమీ చేయలేదని పత్రికావిలేకరులతో వారన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కేరళ శాసనసభ్యుడు

తిరువనంతపురం, అక్టోబరు 14

కేరళ శాసనసభలోని స్వతంత్ర సభ్యుడు శ్రీ ఎమ్. నారాయణ కురూప్ కాంగ్రెస్ శాసనసభా పార్టీలో చేరారు. దీనితో 127 మంది సభ్యులుగల శాసనసభలో కాంగ్రెస్ పార్టీ సంఖ్య స్పీకరుకాక 72 కు పెరిగింది.

భారత వ్యతిరేక ప్రదర్శనల విరమణ

నేపాల్ పౌరసంఘం చర్య

కాఠ్మండూ, అక్టోబరు 15

భారత దేశానికి వ్యతిరేకంగా నేపు జరపదలచుకొన్న ప్రదర్శనలను విరమించుకొంటూ పౌర సంఘం నేడు పిలుపిచ్చింది.

కాఠ్మండూలోయ కమిషనర్ కార్యాలయంనుంచి కొలువడ్డ అధికార విజ్ఞప్తిని పురస్కరించుకొని ఈ ప్రదర్శనలను విరమించు కొంటున్నట్లుగా పౌరసంఘం ప్రకటించింది.

ఈ ప్రదర్శనలవల్ల సంఘ వ్యతిరేక శక్తులు బలపడి విపరీత సంఘటనలు జరగడానికి అవకాశం ఏర్పడుతుందని ఈ ప్రకటనలో చెప్పారు.

మాస్కో, అక్టోబరు 15

పసిఫిక్ సముద్రంలో కొండచరియల అంతరిక్ష లక్ష్యాలకు వినియోగించే కొత్తరకం వాహకరాకెట్లను రష్యా పరీక్షిస్తుందని టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఈ రాకెట్ల ప్రయోగాలు రేపు ప్రారంభించి నవంబరు 30వరకు సాగించాలని ప్రణాళిక వేసుకొన్నట్లు టాస్ తెలిపింది.

ధరల అదుపుకు ప్రణాళికా సంఘం ప్రతిపాదనలు

కేంద్రమంత్రివర్గంచే త్వరలో పరిశీలన

కొలంబో, అక్టోబరు 15

ధరలను అదుపులో పెట్టడానికై ప్రణాళికా సంఘం కొన్ని ప్రతిపాదనలను రూపొందించిందనీ, వీటిని వచ్చే వారం సమావేశం కానున్న కేంద్ర మంత్రివర్గం ముందుంచుతానని ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా తెలియజేశారు.

నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ధరల ఉపసంఘం సమావేశంలో మాట్లాడుతూ, శ్రీ నందా ఇంకా ఇలా అన్నారు:

"ఈప్రతిపాదనలు ఆహారధాన్యాలు, వస్త్రాలు, మందులు-వీటికి సంబంధించినవి. సబ్సిడీ ఉపయోగించే నూనెలు మొదలగు ఇతర సరకుల విషయంలో కూడా ఇటువంటి ప్రతిపాదనలను ప్రణాళికా సంఘం రూపొందిస్తున్నది.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ధరల ఉపసంఘంలో ఏడు గురు సభ్యులున్నారు.

నేటి సమావేశంలో శ్రీ నందాతో పాటు కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ పాటిల్ కూడా ప్రసంగించారు. కమిటీ అక్టోబరు 30 న సమావేశమై కార్యవర్గానికి సమర్పించదలచిన నివేదికకు తుదిరూపు మిస్తుంది.

ధరల సమస్యపై ప్రణాళికాసంఘం అభిప్రాయాలను, వాటిని అదుపులో వుంచడానికి తీసుకోవలసిన చర్యలను గురించి శ్రీ నందా ఉపసంఘానికి వివరించారు.

"ఆహారధాన్యాలకుసంబంధించినంత వరకు వాటి ధరలు పెరగరాదని ప్రణాళికా సంఘం అభిప్రాయపడుతున్నది. ఇతర సరకుల ధరల పెరుగుదలను స్థిరీకరించాలనీ, సాధ్యమయితే కొంతవరకు ధరలను తగ్గించాలనీ ప్రణాళికా సంఘం అభిప్రాయపడుతున్నది" అన్నారు శ్రీ నందా.

ధరలను క్రమబద్ధం చేయడానికి ధరల కంట్రోలుకు మధ్య తేడా వున్నదని శ్రీ నందా అన్నారు. ఇటు ఉత్పత్తిదారులకుగాని, అటు వినియోగదారులకుగాని నష్టం కలిగించకుండా మధ్యదళారీల లాభాలను తగ్గించి సరకుల కొరతను వారు స్వలాభానికి వినియోగించుకోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

రేషనింగు ప్రవేశపెట్టడం అవసరమని ప్రణాళికా సంఘం భావించడం లేదనీ, అయితే, ధాన్యసేకరణ పథకం ప్రవేశపెట్టడం అవసరం కావచ్చునని ప్రణాళికా సంఘం అభిప్రాయపడుతున్నదన్నారు.

శత్రుకు న్యాయమైన కనీసధర గ్యారంటీ, అదేసమయంలో దళారీలు ధాన్యం నిల్వజేసి దాచివేయకుండానూ చర్యలు తీసుకొనడానికి ఈ పథకం అందరూ తోడ్పడగలదని అన్నారు.

ఈ పథకం క్రింద ఉత్పత్తిదారు అయితే తన్నునిరిగా తన ధాన్యం అమ్మాలనే నిర్బంధ ముండవన్నారు.

పాటిల్ వాదం

ధరలు అరికట్టవలసిన ప్రమేయం లేదనేదన్నట్లు శ్రీ పాటిల్ సమావేశంలో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"దేశంలో ఆహార ధాన్యాలకు ముఖ్యంగా గోధుమకు, బియ్యానికి కొరతలేదు. దేశంలో ధాన్యం సేకరించడం ద్వారానూ, దిగుమతుల ద్వారానూ ఇరవై లక్షల టన్నుల బియ్యం నిల్వచేసి వుంచాలని ప్రభుత్వం అనుకొంటూ వుంది.

పంజాబులో వరదలవల్ల బియ్యం ఉత్పత్తి పెద్దగా తగ్గదని అన్నారు. గత రెండేళ్ళలో ఆహార ధాన్యాల దిగుమతి తగ్గింది. విదేశ ద్రవ్యాన్నవసరమైన కొన్ని వాణిజ్య పంటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. ఇందువల్ల వచ్చే విదేశ ద్రవ్యం, ధాన్యం దిగుమతికి ఖర్చుచేసే విదేశద్రవ్యంకన్న ఎక్కువే వుంటుంది."

పసిబాలుడు-పాము

పెనుగులాట

వెల్లటూరు, అక్టోబరు 14

గుంటూరుజిల్లా వెల్లటూరులో శ్రీ వెలగపూడి రంగయ్యగారి కుటుంబంలో నేటి తెల్లవారుజామున అతి విచిత్రమైన సంఘటన జరిగింది. మంచంపై నిద్రిస్తున్న 4 ఏళ్ళ బాలుని మీద పైకప్పునుండి ఒక కోడెత్రాచు పడింది. తల్లిలేచి ఆ ప్రక్కలోనే వున్న మరొక పిల్లవానిని ఆవలకు తీసుకువెళ్తూ కేకలు పెట్టింది. గగ్గోలుతో కుటుంబం యావత్తూ బయటకువచ్చారు. చుట్టుప్రక్కల వారుకూడ లేచారు. ఈ సందడికి నిద్రలోవున్న కుర్రవాడులేచాడు. నిద్రకళ్ళతోనే పెనుగున్న పాములాగి వేళు ప్రారంభించాడు. పాము శరీరాన్ని పెనవైచింది. దరిదాపు నాలుగు అడుగుల పొడవున్న యీ పాముతో పెనుగులాట ప్రారంభమైంది.

తలవైపు ఎడమ చేతిలోనికి వచ్చి పాము నేలపైఆనిపోయింది. అది తనస్థావరంవైపుకులాగ మొదలెట్టింది. కుర్రవాడు బయటకురాప్రయత్నించేస్తున్నాడు. కుర్రవాడు కుడిచేతితో బంధవిముక్తుడుగా ప్రయత్నించగా, పాము ఒకసారి నడుము, వేళ్ళకోసారి మెడను చుట్టివైచింది. ఈ పోరాటం పదినిమిషాలు సాగింది. చివరకు కుర్రవాడు గుమ్మం దాకా వచ్చేసరికి బయటవున్న జనాన్ని చూడటంతో పాము తన పట్టువదలి పరారైంది. కుర్రవాడు కులాసాగా వున్నాడు.

విద్యార్థి నాయకులపై బహిష్కరణల ఉత్తరువు

ప. పాకిస్తాన్‌చే ఉపసంహరణ

కరాచీ, అక్టోబరు 15

పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం 12 గురు విద్యార్థి నాయకులపై కరాచీ నుండి ఒక యేడాదిపాటు బహిష్కరిస్తూ విధించిన ఉత్తరువును నేడు ఉపసంహరించుకొన్నది.

ఈ విద్యార్థి నాయకులు 1960, జనవరి పాకిస్తాన్ శాంతి సమితి ఆధ్వర్యాన క్రింద సెప్టెంబరు 12 న మొదటి బహిష్కరించబడ్డారు. అటు పిమ్మట లాహోర్, హైదరాబాద్ (సింధు), రావల్పిండి, పెషావర్, ముల్తాన్ నగరాలలోకి ప్రవేశం నిరాకరించబడ్డారు. ప్రభుత్వం యీ బహిష్కరణ ఉత్తరువును వెంటనే ఉపసంహరించుకోవటంతో, విద్యార్థుల ప్రధానమైన కోర్కెలు అంగీకరించింది. ఈ కోర్కెలు [illegible] విద్యార్థులు 'ఆందోళన బంధ సంబంధంగా యీ నెల 4 వ తేదీన అరెస్టు చేసినప్పుడు, ఈ సమయంలో బహిష్కరణ చెల్లిపోవటం, మరొక రెండు వందల మందికిపైగా గాయపడటం జరిగింది.

ఇప్పుడు కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ పాక్-భారతదేశాలు రెండికీ ప్రమాదకరం

ఐరాసలో భారత ప్రతినిధి ప్రసంగం

ఐరాస, అక్టోబరు 15

కాశ్మీర్‌లో జనవాక్య సేకరణకు భారత ప్రభుత్వం ఇప్పటికి అంగీకరించిందని, ఐరాస సర్వసభ్య మహాసభలో భారత ప్రతినిధి బి. యన్. చక్రవర్తి నేడు ఖండితంగా తెలిపారు. ఇప్పుడు జనవాక్య సేకరణ జరపడంవల్ల భారత, పాకిస్తాన్‌లలో మరొకసారి మతకలహాలను రెచ్చగొట్టగలదనీ, ఉభయ ప్రాంతాల్లోని మైనారిటీ మతవాదులకిది విపత్కరం కాగలదనీ ఆయన అన్నారు.

భారతదేశాన్ని విమర్శిస్తూ పాక్ విదేశాంగమంత్రి మహమ్మదలీ శుక్రవారంనాడు చేసిన ప్రసంగానికి జవాబుగా చక్రవర్తి నేడీ ప్రసంగం చేశారు.

ఆయన తన ప్రసంగంలో ఇలా అన్నారు:

పాకిస్తాన్ ప్రభుత్వం తన దేశంలోని మైనారిటీమతస్థుల యోగక్షేమాలను గురించి ఏమాత్రం శ్రద్ధవహించలేదు. భారతప్రభుత్వం అలా కాకుండా తనదేశంలోని మైనారిటీ మతస్థులను గురించి శ్రద్ధవహించింది.

కాశ్మీర్ విషయంలో లోగడ ఐరాస చేసిన నిర్ణయాలను పాకిస్తాన్ పాటించలేదు. అలా చేసిఉంటే జనవాక్య సేకరణ జరిగిఉండేది.

జనవాక్య సేకరణవల్ల కలుగగల ముప్పు

ఆ నిర్ణయాలకు ఇప్పటికుకూడా భారతదేశం బద్ధురాలై ఉండడమూ, వాటి ప్రాతిపదికపై వ్యవహరించడమూ ఇక సాధ్యం కాదు.

ఎంతో కృషిజరిగినమీదట, భారత దేశంలో, మత ప్రసక్తిలేని లౌకిక ప్రాతిపదికపై సుస్థిర ప్రజా స్వామ్యాన్ని రూపొందించడంలో మా ప్రభుత్వం సఫలీకృతం అయింది. మా దేశంలో ఎనిమిదికోట్లమంది ముస్లిములున్నారు. అ సేకలక్షలమంది క్రైస్తవులూ, తదితర మైనారిటీ మతస్థులూ ఉన్నారు. మాకు ఉపయోగకరంగా వుపకలూ, హత్యలూ మరొకసారి జరిగి, మా దేశంలోని సుస్థిరతకు భంగం కలిగించడమూ, మా మనుగడకే ప్రమాదం తెచ్చిపెట్టడమూ మాకు ఎంతమాత్రమూ సమ్మతం కాదు.

సమస్యలను దాటవేసే పాక్ మంత్రి ధోరణి

పాక్ విదేశాంగమంత్రి మునుపటి నా ప్రసంగం భాగాలనూ, భారతీయ పత్రికల ప్రకటనలభాగాలనూ సందర్భశుద్ధి లేకుండా ఉదహరించారు. అక్టోబరు మూడవ తేదీని ఆయన చేసిన ప్రసంగంలో పేర్కొన్న సమస్యలకు మహమ్మదలీ సమాధానాలే ఇవ్వలేదు. పైగా గందరగోళం చేయడానికి ప్రయత్నించాడు.

తూర్పుపాకిస్తాన్‌లోని ముస్లిమేతరులను పనిగట్టుకొని తరిమివేస్తున్నారన్న దానికి పాక్ విదేశాంగమంత్రి జవాబేమీ ఇవ్వలేదు.

భారతదేశపు తూర్పు మండలపైన కాథిక్కార వర్గంలో చేసిన సాధారణ మార్పులకు మహమ్మదలీ, ఏదో చాలా ప్రమాదం జరిగిపోతున్నట్లు వ్యాఖ్యానం చేశారు. పైగా పైనికులు భారతదేశంపై ఇటీవల జరిపిన సీమాతిక్రమణల దృష్ట్యా అవసర మయిన మార్పులివి.

(ఇదంతా తూర్పు పాకిస్తాన్‌కి వ్యతిరేకంగా ఉద్దేశించినదని పాక్ మంత్రి వ్యాఖ్యానించారు.)

కమ్యూనిజాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నానని పాకిస్తాన్ చెప్పుకుంటుంది. ఆ కారణంగా పశ్చిమ దేశాలనుండి పెద్దగా సైనికసహాయం పొందుతూండికూడా, ఇటువంటి పాకిస్తాన్ ఇటీవల చైనాతో ఘర్షణలు రాజుకొని తిరగ నారంభించింది. అంతేకాదు; ఆగ్నేయాసియా సైనిక

(మిగతా 2 వ పేజీలో)

మద్రాసు ప్రభుత్వ బస్ కార్మికుల సమ్మె

కండక్టరును తొలగించినందుకునిరసనగా

మద్రాసు, అక్టోబరు 15

ఒక బస్ కండక్టరును తొలగించినందుకు నిరసనగా నేడు దయామద్రాసు ప్రభుత్వ బస్ కార్మికులు ఆకస్మికంగా సమ్మె చేశారు. నిన్న రాత్రి కార్మికులుతమ సమావేశంలో ఈ నిర్ణయం చేసుకున్నారు. తొలగించిన బస్ కండక్టరును తిరిగి పనిలోనికి తీసుకోవలసినదిగా హామీ యివ్వడానికి అధికారులు అంగీకరించనందున కార్మికులు నేటి ఉదయం డిపోలనుండిబస్‌లనుతీసుకొని వెళ్ళలేదు.

మూడువారాలక్రితం ఒక విద్యార్థిని ఈ కండక్టరు కొట్టాడనీ, అందుచేత విచారణ జరిపి ఈ కండక్టరును తొలగించామనీ అధికారులు అంటున్నారు.

బస్‌లను తీసుకు వెళ్ళనీయవద్దని రవాణా మంత్రి యిచ్చిన ఉత్తర్వులు తెలియని కొంతమంది కార్మికులు తండియార్‌పేటలో నున్న బస్‌లను పైటకుతీసి నడిపించబోయారు. కాని సమ్మె చేస్తున్న కార్మికులు ఆ బస్సులను ఆపుజేశారు. పోలీసులు వచ్చి వీరిని చెదరగొట్టారు. ప్రయాణీకులందరూ దిగిపోవడంవలన ఆ బస్ ఆగిపోయింది. ఈ గలాటాలో ఒక కండక్టరుకు దెబ్బలు తగిలాయి. అతనిని ఆస్పత్రికి తీసుకొని వెళ్ళారు.

ఈ సంఘటన సందర్భంలో అక్కడ ఉన్న పోలీసు కమిషనర్ మళ్ళీ ఉద్యోగం లిచ్చే వరకు బస్‌లు నడవవని అన్నారు.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధంగాబడిన తమిళనాడు రవాణా కార్మికసంఘం ఈ సమ్మెకు నాయకత్వంవహించుతున్నట్లు అధికారులు తెలియజేశారు. సమ్మె ప్రశాంతంగా సాగుతూంది.

వచ్చే నెల ఢిల్లీకి లార్డ్ మౌంట్‌బాటన్ రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 15

భారతదేశం మాజీ గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్ బాటన్ వచ్చే నెల ఢిల్లీకి రానున్నారు. ఆయన నవంబరు 8 వ తేదీ వచ్చి 8 రోజులు ఇక్కడ వుంటారు.

అక్టోబరు నెలాఖరులో ఇక్కడికి రానున్న మలయా ప్రధాని టంకూ అబ్దుల్ రహమాన్ ఖాన్, పై ప్రెస్ ప్రధాని అర్సి టీవన్ సుకారియోన్, పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు లూబ్కే, మొదలైన రాజు నవంబరు, డిసెంబరు నెలల్లో మన దేశం వస్తున్నారు.

వచ్చే సంవత్సరం లెబనాన్ ప్రధాని, గ్రీస్ రాజు దంపతులు, జెకోస్లావేకియా అధ్యక్షుడు భారత దేశం రానున్నారు. అయితే వారు ఏ తేదీల్లో ఇక్కడికి వచ్చేది ఇంకా నిర్ణయం కాలేదు.

న్యూఢిల్లీ, అక్టోబరు 15

రక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్ నేటి సాయంత్రం హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని నేఫా ప్రాంతంలోని తాజా పరిస్థితిని గూర్చి చర్చించినట్లు తెలుస్తుంది.

ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చి అధ్వాన్నస్థితి

ఏడు నెలలుగా టీచర్లకు జీతాలు బంద్

గుంటూరు, అక్టోబరు 16

ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చి అధికారంక్రిందఆంధ్రప్రదేశ్‌లో అనేక విద్యాసంస్థలు, ట్రెయినింగు పాఠశాలలు, ఆస్పత్రులు మొదలైనవి పని చేస్తున్నాయి. వివిధ శాఖలకు సంబంధించిన 8 బోర్డులు యీ సంస్థల నిర్వహణను చర్చిఅధికారానికి లోబడి సాగిస్తున్నాయి. చర్చి కార్యవర్గానికి శ్రీ కే. కృపాదానం అధ్యక్షులుగానూ, ఎ. సి. కాలేజి మాజీ ప్రిన్సిపాల్ డాక్టరు టి. యస్. పౌలస్ కార్యదర్శిగానూ వుంటున్నారు. సెకండరీ విద్యాబోర్డుకు అధ్యక్షులుగా కూడా డా॥ పౌలస్‌గారే వుంటున్నారు.

ఇటీవల చర్చికి సంబంధించిన అనేక విషయాలు కోర్టుల దృష్టికి వచ్చినవి. సివిల్, క్రిమినల్, పోలీసు చర్యలకు లోబడి చర్చి వ్యవహారాలు సంతృప్తికరంగా జరగడంలేదు. చర్చి అధికారులు, ప్రభుత్వ వుద్యోగులను కూడా ఇక్కట్లకు గురిచేస్తూ ఉండటంవల్ల ప్రభుత్వం వారిచ్చే విద్యా గ్రాంటులను ఆపివేసి వారని తెలిసింది.

లూథరన్ (ప్రస్బిటీరియన్) చర్చి కార్యసాధక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని పనిలో నుండి బర్తరఫ్ చేయడం, ఎ. సి. కాలేజీ పనివారిని 50 మందిని పనిలోనుండి బర్తరఫ్ చేయడం, లూథరన్ ముద్రణాలయంలో పనిచేస్తున్న 50 మంది పనివారికి (అందులో గొండరు నికిలాంగులు కూడా) పనిలేకుండగా, 60, 70 సంవత్సరాలుగా పని చేస్తున్న ఆ ముద్రణాలయాన్ని మూయించి వేయడం, మొదలైన చర్యలవల్ల, ప్రజలలో యిటీవల చర్చి వ్యవహారాలపట్ల కొంత అసంతృప్తి బయలుదేరింది.

ప్రభుత్వ గ్రాంట్లు ఆపుచేయడంవల్ల చర్చి మూలధనం రు. 80 వేలలో కొంతమొత్తం అప్పుగా తెచ్చి పాఠశాలను కొంతకాలంగా నడుపుతున్నట్లు, యిటీవల చర్చి మూలధనంలో నుంచి అప్పుకూడా నిరాకరించబడ్డట్లు తెలిసింది. ఫలితంగా, ఉపాధ్యాయులకు 7 నెలలుగా జీతాలు ముట్టడంలేదని తెలుస్తున్నది.

ప్రభుత్వ వుద్యోగులను అనులుబరచే వరకూ గ్రాంటు యివ్వబోమని ప్రభుత్వం అంటూన్నది. మూలధనంనుంచి అప్పువ్వడానికి వీలులేదని చర్చి అంటూన్నది. (ప. వి.)

కేరళ ప్రాథమిక ఉపాధ్యాయుల సమ్మె నిర్ణయం

కాలికట్, అక్టోబరు 15

తమ కోర్కెలను అంగీకరించని పక్షంలో జనవరి 16వ తేదీన రాష్ట్ర వ్యాప్త సమ్మె చేయాలని కేరళ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సంఘం తీర్మానించింది. ప్రభుత్వం ఉపాధ్యాయుల కనీస వేతనాలను [illegible] యివ్వాలని [illegible] తున్నారు. ఈ సంఘంలో 30 వేల మంది సభ్యులున్నారు. ఒక లక్ష టూహాయల పోరాట నిధిని వసూలు చేయాలని వీరు నిర్ణయించారు.

అక్టోబరు 17 న బొంబాయి మోటారు రవాణా కార్మిక సమ్మె

బొంబాయి, అక్టోబరు 15

మధ్యప్రదేశ్‌లో అక్టోబరు 1 వ తేదీ నుండి సమ్మె చేస్తున్న మధ్యప్రదేశ్ రవాణా కార్మికులపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న ఆగడాలకు నిరసనగా బొంబాయి రవాణా కార్మిక సంఘం అక్టోబరు 17 వ తేదీన సమ్మె చేయ నిశ్చయించింది.

ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభ వాయిదా

విజయవాడలో కలరా వలితంగా

విజయవాడ, అక్టోబరు 16

ఈ నెల 18 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు విజయవాడలో జరుగవలసిన ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభ విజయవాడలో కలరా వలితంగా వాయిదా పడినని ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ బూరాడ సీతారామయ్యగారు ప్రకటించారు.

విజయవాడలో సమ్మేళనాలు జరగకూడదని ప్రకటించి ఉత్తర్వులున్నట్లు మునిసిపల్ అధికారులు తెలియజేయడంవల్ల మహాసభను ఇలా వాయిదా వేయవలసి వచ్చిందనీ, మహాసభ తిరిగి ఎప్పుడు జరిపేది ఆ తర్వాత తెలియజేస్తామని శ్రీ సీతారామయ్యగారు ప్రకటించారు.

మరక పడకూడదు...చెడగొట్టకూడదు!

కాలుమందే సిగరెట్‌ను ఏ కర్ర సామాను మీదనూ వేయకుండుట. లేదా ఏ శృంగారముగ నున్న బల్లమీదనైనా నొక్కి ఆర్పకుండుట అవశ్యకమైన పిర్యాది. ఏమైనా దగ్గినందుకోండి. మీరు బల్లమీద కాలిన తొట్టెనుగాని లేక ఎలవరాతి టీపాయిమీద మిట్టిరంగు మరక గాని కలిగించకుండా వుండగలరు.

మీ పిపాసమునకు, బహుమానమునకు మంచి ఆట్టాపికరమైనవి

పనామా

CIGARETTES

20

జీవి చివరి దమ్ము వరకూ మంచివి

గోల్డ్ ఫ్లేక్ కంపెనీ లిమిటెడ్

భారతదేశమందు ఇటీవ పరిశ్రమల్లో గొప్ప వాటియ పెట్టుబడి

విశాలాంధ్ర

అనుచిత వైఖరి

పదిహేను రోజులుగా నిరాహారవ్రతం సాగిస్తున్న హైదరాబాద్ ఆయుర్వేద కళాశాల విద్యార్థుల కోర్కెలను ప్రభుత్వం సానుభూతితో పరిష్కరించటానికి బదులు, దీక్షవిరమించి కళాశాలకు హాజరుకాకపోతే సప్లతొలగిస్తామని బెదిరించడం పూర్తిగా అనుచితం. విద్యార్థులు ఇచ్చిందులను గుర్తించే ధోరణికి కాక నిరంకుశ ధోరణి కిది తార్కాణం.

దీక్ష పహిస్తున్న విద్యార్థులందరూ, సుమారు ఆరు సంవత్సరాలు విద్యాభ్యాసం చేశారు. శుద్ధ ఆయుర్వేదంతోపాటు, అలోపతి వైద్యవిద్యను కూడా తమకు బోధించి, జి. సి. ఐ. యమ్ పట్టాను ఇవ్వవలసిందిగా వారు కోరుతున్నారు. ఇదేసమస్యపై గత సంవత్సరం కూడా ఎరు అందోళన చేశారు. తమ కోర్కెలను సానుభూతితో పరిష్కరిస్తామని నాటి ప్రభుత్వం హామీ ఇవ్వటంతో అప్పటికాఅందోళన విరమించారు. కాని ప్రభుత్వం మాత్రం ఏ పరిష్కారమూ సూచించలేదు.

ఆరేండ్ల కోర్సును అయిదేండ్లకు తగ్గించి సన్నద్ పత్రాలను మాత్రం ఇస్తామని ప్రభుత్వం అంటున్నది. ఈ ప్రకటన విద్యార్థులకు అశనిపాతమైంది. కనుకనే విద్యార్థులు నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

ఆయుర్వేద విద్య నిరుపయోగమని ప్రభుత్వం భావిస్తే ఇక ముందే కళాశాలలో విద్యార్థులను చేర్చుకోకుండా మొత్తం కళాశాలనుమూసివేయవచ్చు. కాని అయిదేండ్లకుపైగా విద్యాభ్యాసం చేసిన విద్యార్థులకు కేవలం సన్నద్ పత్రాలిచ్చి పంపుతామనటం అనుచితం. ఈ విద్యార్థులకు అవసరమైన ఇతర శిక్షణకూడా ఇచ్చి జి. సి. ఐ. యమ్. పట్టాలివ్వడమే సముచితం కాగలదు.

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం కళాశాల మేనేజింగ్ కమిటీలో ముగ్గురు లేర్పడి, కళాశాల నిర్వహణ అవక తవకగా తయారైంది. కళాశాలగుర్తింపును విశ్వవిద్యాలయం రద్దుచేసే స్థితి కూడా ఒకదశలో ఏర్పడ్డది. అప్పుడు విశ్వవిద్యాలయాధికారులకు రాజీపథకం సూచించి మేనేజిమెంటు అపథకానికి అంగీకరిస్తే కళాశాల అనుబంధ హోదాను కొనసాగిస్తామన్నారు. మేనేజిమెంటు ఆరాజీ ప్రతిపాదనను పేరుకు అంగీకరించింది. కాగా ఆ మరుసటి రోజునుంచి తిరిగి పాలకవర్గం మురా తగాదాలలో మునిగిపోయింది.

ఇందుకు నిరసనగా పందలాది విద్యార్థులు సమ్మెచేస్తున్నారు. ఇంత అసమర్థతను ప్రదర్శిస్తున్న కళాశాల మేనేజింగ్ కమిటీని తొలగించి, విద్యాలయ నిర్వహణను ప్రభుత్వం స్వాధీనంచేసుకోవటం ఒక్కటే సరియైన మార్గం. ప్రభుత్వం అపని చేయకుండా మీనమేషాలులెక్కిస్తున్నది.

మేనేజిమెంటులోని కలతలు, ప్రభుత్వ అసమర్థత ఈ రెండు కారణాలవలన విద్యార్థులు పై రెండు సందర్భాలలోనూ తీవ్రమైన ఇబ్బందులకు గురిఅవుతున్నారు.

విద్యార్థుల కోర్కెలపట్ల సానుభూతి రాష్ట్రవ్యాపితంగా వ్యక్తమౌతున్నది అసలే కళాశాల విద్యార్థుల శాంతం చాలా తక్కువగా ఉన్న మనరాష్ట్రంలో, పరిపాలనా సంబంధమైన కలతల ఫలితంగా, విద్యార్థుల విలువైన కాలం నెలల తరబడి వృథా కావటం శోచనీయం. విద్యార్థుల బాధ్యతలను గురించి పదే పదే హితబోధలు చేసే మంత్రులు, తమ బాధ్యతల నిర్వహణలో అంత బాగు ప్రదర్శించటం పూర్తిగా గర్హనీయం.

ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యల తీవ్రతను గురించి, ఆయుర్వేద విద్యార్థుల న్యాయమైన కోర్కెలకు అంగీకరించి నిరాహారదీక్ష విరమణకు తోడ్పడాలనీ, అమలాపురంకళాశాలనుస్వాధీనం చేసుకోవాలనీ కోరుతున్నాము.

సిర్పూరు కార్మిక ఐక్యతను చెడగొట్టేయత్నం విఫలం

లే ఆఫ్, పెట్టి ఉండగానే కార్మికులచేత పని చేయించడానికి మేనేజిమెంటు ఎత్తు

(విశాలాంధ్ర విలేకరి)

సిర్పూర్, అక్టోబరు 9

సిర్పూర్ పేపరుమిల్లు, సరోజినీ పేపర్ ఫ్యాక్టరీ మేనేజిమెంటువారు కార్మికుల ఐక్యతను చెడగొట్టడానికి మూడోసారి ప్రయత్నించి విఫలమైనారు.

ఈ నెల 7వ తేదీన "లే ఆఫ్"ను విరమించుకొంటున్నాము, గనుక కార్మికులంతా పనికి రావాలని మేనేజిమెంటువారు తమ అనుకూలురులతో ప్రచారం చేయించారు. నిజమేనని కార్మికులంతా అనుకున్నారు. కాని మేనేజిమెంటువారు "లే ఆఫ్"ను తీసివేయలేదుగదా వేరే విధమైన నోటీసు గేటువద్ద పెట్టించారు.

మొదట వెయ్యిమంది కార్మికులు పనికి రావాలని స్టీం, కరెంటు సరిపోయేంత సప్లయిచేస్తే రెండు రోజులలో 2000మందిని, నాలుగు రోజులకు మిగతా కార్మికులందరిని పనిలోకి తీసుకుంటామని, తర్వాత "లే ఆఫ్"ను తీసివేస్తామని నోటీసులో ఉంది.

ఈ నోటీసుచూచి మేనేజిమెంటు ఎత్తుగడలలో ఇది ఒకటిగా కార్మికులు భావించారు. మేనేజ్‌మెంటు తంత్రమున కొంతమంది కార్మికులు పనికి పోవాలనుకొన్నారు. కాని ఈ నోటీసును చూసిన తర్వాత వారుకూడా పనికి పోలేదు. ఈ విధంగా "లే ఆఫ్"పెట్టి పుండగనే కార్మికులచేత పని చేయించి, కార్మికులమీద తప్పుతేల్చడానికి, ఇవ్వవలసిన హక్కులను ఇవ్వకుండా ఎగనామం పెట్టడానికి మేనేజిమెంటువారు యత్నించడం పరిపాటి అయింది. కాని కార్మికులు పట్టుదలతో వున్నారు. జీతాలు ఇవ్వకుండా పనులు గడుస్తున్నా కార్మికులు తమ గుగల వస్తువులను, చివరికి ఇండ్లలో గల బిందెలు, చీలలుగూడ అమ్ముకొని కాలచక్రాన్ని దొర్లిస్తున్నారు.

వైరా అధ్యక్షునిపై దౌర్జన్యానికి నిరసన

వైరా, అక్టోబరు 13

ఖమ్మం జిల్లాలో ప్రముఖ పత్రికా విలేకరి, జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సభ్యుడు, వైరా పంచాయతి అధ్యక్షుడు అయిన శ్రీ శాఖమూరి సీతారామయ్యగారిపై వైరా పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తూ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ప్రధాన కార్యదర్శి, స్థానిక అసోసియేటెడ్ న్యూస్ సర్వీస్ ప్రతినిధి అయిన శ్రీ హీరాలాల్ మోరియా ఒక ప్రకటన చేశారు.

వైరా పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టరు దౌర్జన్యం పోలీసు శాఖ ప్రతిష్ఠనూ, జర్నలిస్టుల మర్యాదకూ భంగకరంగా వున్నదని చెప్పారు.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉంది: "స్థానిక పోలీసులపై పత్రికలలో వార్తలు ప్రచురిస్తున్నారంటూ శ్రీ సీతారామయ్యగారిని సబ్‌ఇన్‌స్పెక్టరు దూషించినట్లుగా తెలిసి జిల్లాలోని పత్రికా విలేకరులు చాలా ఆశ్చర్య చకితులు కావలసి వస్తున్నది. పత్రికా విలేకరులు, తమ బాధ్యతలను నిర్వహిస్తున్న సందర్భంగా పోలీసుశాఖకు అహితమైన వార్తలు వుంటే చట్టబద్ధంగా పర్యవసానాలకోసం పరిశీలించడం సబబైన విషయం. పోలీస్ శాఖలోని బాధ్యతగల ఉద్యోగియులా చట్టవిరుద్ధంగా ప్రవర్తించడంపట్ల ప్రభుత్వం తక్షణం చర్యగైకొనాలని అర్థిస్తున్నాను".

బాపుఆర్టు ఎగ్జిబిషన్

విజయవాడ, అక్టోబరు 9

బాపు ఆర్టు ఎగ్జిబిషన్ కమిటీ కార్యదర్శిగారిచే ప్రకటిస్తున్నారు:

విజయవాడలో సంవత్సరం నెలలో జరగనున్న బాపుఆర్టు ఎగ్జిబిషన్ సందర్భంలో విడుదల చేస్తున్న సావనీర్‌లో బాపు చిత్రాలను అనుసరిస్తున్న యువ చిత్రకారుల ఉత్తమ చిత్రాలను కొన్నింటిని ప్రచురించడానికి, మిగిలిన వారిని బాపు చిత్రాలతో పాటు ప్రదర్శించడానికి నిర్ణయించాం.

ప్రజలపై బాపు చిత్రాల ప్రభావాన్ని తెలియజేసేవిగాని, ఆయన చిత్రాల విశిష్టతను తెలియజేసేవి గాని,- అవిరేఖా చిత్రాలు కావచ్చు, వ్యంగ్య చిత్రాలు కావచ్చు - అక్టోబర్ 20వ తారీఖులోగా అందేలాగ పంపాలి. ఆ పంపించే కాగితాలు 8x6 అంగుళాల సైజులో వుండాలి. భారతదేశంలో ఏమూల నుంచైనా ఎవరైనా పాల్గొనవచ్చు.

చిత్రాలు యీ క్రింది చిరునామాకు పంపవలసింది. బాపు ఆర్టు ఎగ్జిబిషన్ కమిటీ, శ్రీ విజయాటాకీస్, విజయవాడ - 2.

పుష్టికరమైన ఆహారం పై ప్రచారం

అవసరమని అగ్నేయాసియా గోష్ఠి అభిప్రాయం

హైదరాబాదు, అక్టోబరు 15

పుష్టికరమైన ఆహారాన్ని గురించి ప్రజలకు తెలియజేయడం ద్వారా ఆసియాదేశాల్లో ఇప్పటికన్నా ఎక్కువ మంది ప్రజలు బలవర్ధకమైన ఆహారాన్ని, వారికున్న ప్రస్తుత ఆర్థిక వనరులతోనే సంపాదించవచ్చునని, అయితే, వారు తమ ఆహారపదార్థాలను ఎన్నుకోవడంలో కొంత జాగ్రత్త వహించడం అవసరమనీ, ఆగ్నేయాసియా దేశాల ప్రతినిధుల పౌష్టికాహార గోష్ఠి అభిప్రాయ పడింది.

గర్భిణీ స్త్రీలు తగిన ఆహారం తినకపోవడం అనేక దేశాలలో శిశుమరణాలకు ప్రధాన కారణమని గోష్ఠి ఆమోదించిన నివేదికలో చెప్పారు. పిల్లకు చాలినన్ని చనుబాలు లేకపోవడానికి కూడా ఇదే కారణమని నివేదికలో చెప్పారు.

గోష్ఠిలో పదకొండు ఆసియా దేశాలు పాల్గొన్నాయి. ఆంధ్రప్రదేశ్ గవర్నరు దీనికి ప్రారంభోత్సవము చేశారు. హైదరాబాద్‌లోని పౌష్టికాహార పరిశోధనాలయ డైరెక్టరు డా॥ గోపాలన్ ఈ గోష్ఠి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆహార వ్యవసాయ సంస్థ, విరాసశిశు అత్యవసర సహాయక నిధి సంస్థ కలసి ఈ గోష్ఠిని ఏర్పాటుచేశాయి.

పాఠశాలల్లో పిల్లలకు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలలో గృహిణులకు, పశుపోషణపై ప్రభుత్వం నిర్వహించే శిక్షణ కేంద్రాలలో రైతులకు పౌష్టికాహారాన్ని గురించి వివరించడం కొంత ఉపయోగకరంగా వుంటుందని నివేదిక స్పష్టంచేసింది.

పరద బాధితులకు జాతీయ సహాయం

హైదరాబాదు, అక్టోబరు 14

ప్రధానమంత్రి నెహ్రూ జాతీయ సహాయనిధినుండి ఆంధ్ర ప్రదేశ్‌లోని వరదబాధితులకు 45 వేల రూపాయలు మంజూరుచేశారు.

ఇందులో 20 వేలు హైదరాబాదు మేయరు సహాయనిధికి కూడుకట్టారు.

తిరుగుబాటుదార్ల నుండి 'సాదా' పూర్తిగా విముక్తి

యెమెన్ అధ్యక్షుడు సల్లాల్ ప్రకటన

కైరో, అక్టోబరు 14

ఇప్పటిదాకా ఏమీర్ హస్సన్ తిరుగుబాటుదారు సైనికులస్వాధీనంలో వున్న సాదా, మాబ్ పట్టణాలు సంపూర్తిగా విముక్తి పొందాయని యెమెన్ అధ్యక్షుడు సల్లాల్ నేడు సానాలో జరిగిన ఒకబహిరంగ సభలో ప్రకటించినట్లు కైరో రేడియో తెలియజేసింది.

"మన సైనికులు సాదాకు చేరుకొని, మాబ్‌ను విముక్తంచేసి, సాదీ అరేబియా, జోర్డాన్‌ల తోడ్పాటులైన దేశద్రోహులను నాశనం చేశాయని మన ధాటికి తట్టుకోలేక విద్రోహులు సౌదీ అరేబియాకు పిక్కబలం చూపా"యని సల్లాల్ చెప్పారని కైరో రేడియో వివరించింది.

యెమెన్‌లో యేర్పడ్డ కొత్తప్రభుత్వాన్ని ఇప్పటికి 20 దేశాలు గుర్తించాయని, ఇతర దేశాల కూడా గుర్తింపుకై తాము అభ్యర్థించినట్లు ఆయన తెలియజేశారు;

"అరబ్ జాతీయతకేకాక మానవ జాతికే అవమానకరమైన ఒక ప్రభుత్వాన్ని రూపుమాపడమే యెమెన్ విప్లవం ముఖ్యోద్దేశం. అందుచేత ఆలాంటి పాపిష్టి ప్రభుత్వాన్ని తిరిగి ప్రతిష్ఠించడానికి ప్రయత్నించే వ్యక్తులు దైవానికి మానవజాతికి వ్యతిరేకులు" అన్నారు యెమెన్ అధ్యక్షులు.

సభలు-సమావేశాలు

ఆత్తిలి బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ సమావేశం 18-10-62 నపగలు 11 గంటల నుండి పెనుమంట్ర గ్రామంలో జరుగుతుంది.

వైస్‌ఛాన్సలర్ల తీర్మానానికి విద్యార్థి ఫెడరేషన్ హర్షం

ప్రాంతీయ భాషల్లో విద్యాబోధ చేయాలన్నందుకు

విజయవాడ, అక్టోబరు 15

ప్రాంతీయ భాషలలో విద్యాబోధన జరగాలని, వైస్ ఛాన్సలర్ల సమావేశంలో చేసిన తీర్మానానికి జ్వలంత్ ప్రకటిస్తూ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ఈ రోజున ప్రకటన చేసింది

ఈమధ్య కాలంలో ఢిల్లీలో సమావేశమైన వైస్-ఛాన్సలర్ల సమావేశం "ప్రాంతీయ భాషలలో విద్యాబోధన జరగాలి" అని తీర్మానించింది.

ఈ సమస్య "మాతృభాష తల్లిపాలవంటిది" అని శ్రీ బాపూజీ ఉద్ఘాటించిననాటినుండి నేటివరకు అనేకులు- విద్యావేత్తలు - విద్యార్థులు ప్రాంతీయ భాషలో విద్యాబోధనజరగాలనిఅంటూ తీవ్ర చేయడం అనేక విశ్వవిద్యాలయాలు అలా ప్రారంభించటం స్వవిదితమే. ఏతేపే కారణం వల్లనైతే కానివ్వండి యింతవరకు అన్ని విశ్వ విద్యాలయాలు - అలాగే ప్రత్యేకంగా ఆంధ్ర విశ్వ విద్యాలయాలు యిలాంటి మార్గాన్ని తీసుకు రాలేదు.

కాని నేటికైనా వైస్-ఛాన్సలర్ల సమావేశం యీ విధానాన్ని అంగీకరించినందుకు హర్షించ తగినది. అయితే ఈ నిర్ణయం మాత్రం వైస్ - ఛాన్సలర్లకు వదలివేశారు.

మిగిలిన విశ్వవిద్యాలయాలు ముఖ్యంగా ఆంధ్ర విశ్వవిద్యాలయాలు యీ తేదీని వచ్చే విద్యాసంవత్సరం నుండి ప్రాంతీయ భాషలలో విద్యాబోధన ప్రారంభించాలని, అందుకు దోహదంగా అనువదించబడివున్న పుస్తకాలను సవరించటానికి, అవసరమైన పుస్తకాలను అనువదించటానికి వివిధ విశ్వవిద్యాలయాలలోనూ మిగిలిన వెంటనే నియమించాలని, అందుకు ప్రభుత్వం కొంత ఆర్థిక సహాయం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కోరుతూంది.

బోధనా భాషగా ఇంగ్లీషే కావాలట

కేరళ స్టూడెంట్సు యూనియన్ తీర్మానం

ఎర్నాకుళం, అక్టోబరు 14

యూనివర్సిటీలలో బోధనా భాషగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెడితే దేశ ఐక్యతకు భంగం వీల్పడుతుందని కేరళ స్టూడెంట్సు యూనియన్ వారు ఒక తీర్మానాన్ని నేడు ఆమోదించారు.

దేశంలోని వివిధ ప్రాంతాలమధ్య సమన్వయానికి యూనివర్సిటీలలో బోధనాభాషగా ఇంగ్లీషు ఉపయోగపడుతున్నదని వారన్నారు.

ప్రాంతీయ భాషలనే బోధనా భాషలుగా చేయాలని ఈ మధ్య యూనివర్సిటీల ఉపాధ్యక్షులు చేసిన నిర్ణయాన్ని వారు హిందీభాషావాదులు హిందీ రాని వారిపై తమ భాషను బలవంతంగా రుద్ద ప్రయత్నంగా వారు వర్ణించారు.

సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన కోశం

సంజీవరెడ్డిచే ఆవిష్కరణ

హైదరాబాద్, అక్టోబరు 14

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఆంధ్ర సారస్వత పరిషత్ ఆవరణలో సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన కోశం తృతీయసంపుటిని ఆవిష్కరించారు.

సభకు కేంద్ర సమాచార మంత్రి శ్రీ దేశవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

సంగ్రహ విజ్ఞానకోశ సమితికి రాష్ట్ర ప్రభుత్వం కొంత మొత్తం గ్రాంటుగా ఇస్తున్నదనీ, సమితికి ప్రజల ఆర్థిక సహాయం చేయాలనీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎమ్.బి. రాజు తన స్వాగతోపన్యాసంలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ గోపాలరెడ్డి సమితి కృషిని అభినందిస్తూ ప్రసంగించారు:

దేశంలోనే అనేక రాష్ట్రాలలో కన్నా ఆంధ్రులలో అక్షరాస్యుల సంఖ్య తక్కువగా వుండడం శోచనీయమన్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ విజ్ఞాన కోశం తయారుచేయడం చిన్న విషయం కాదనీ, ఇందులో రచయితలు ప్రజలు కమిటీకి తోడ్పడాలని శ్రీ సంజీవరెడ్డి కోరారు.

సమితి కార్యదర్శి శ్రీ కె. లక్ష్మీరంజనం, శ్రీ పి. వి. జి. రాజు కృష్ణస్వామి దేవాలయ నిధివారు సమితికి వరహా లక్ష్మీనరసింహం పెద్ద మొత్తం విరాళం ఇచ్చారు.

భద్రాచలం మాజీ శాసన సభ్యురాలి అభూత కల్పనలు

స్థానిక కమ్యూనిస్టు సమితి కార్యదర్శి విమర్శ

భద్రాచలం, అక్టోబరు 12

భద్రాచల ప్రాంతంలో గిరిజనులపై ఫారెస్టువారి దోపిడీ దౌర్జన్యాలకు మాజీ గిరిజన కాంగ్రెసు శాసనసభ్యురాలు శ్రీమతి వాణీ రమణారావు మద్దతు ఇవ్వడాన్ని ఖండిస్తూ భద్రాచలం విడిజన్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. వి.ఆర్. చంద్రం ఒక ప్రకటన చేశారు.

అందులో ఈ దిగువ అంశాలు ఉన్నాయి:

"గత ఎన్నికలలో కమ్యూనిస్టుల చేతిలో తీవ్రపరాజయంపొందిన శ్రీమతి వాణీ రమణారావు గిరిజనులకు వ్యతిరేకంగా గుడ్డిక మ్యూనిస్టు వ్యతిరేకతతో ఈనెల 8వ తేదీన ఒక పత్రికలో విచిత్రమైన విమర్శ చేశారు. అందులో, అమాయకులయిన గిరిజనులను కిట్టెపుల్లలు దొంగతనంగా అమ్మేందుకు కమ్యూనిస్టులు ప్రోత్సహిస్తున్నారని, వారితో పోలీసులు మరికయ్యారని ప్రకటించారు.

ఈ ప్రాంతంలో అనాదినుండి కోయస్త్రీలు కిట్టెలమ్ముకొని జీవిస్తున్నారు. కాని యీ నాడేదో కమ్యూనిస్టులే ప్రోత్సహించారనేది పచ్చి అబద్ధం. ఫారెస్టు డిపార్టుమెంటువారు గిరిజనులపైచేసే జులుముకూడా యీ నాటిది గాదు. కాంగ్రెసు ప్రభుత్వ హయాంలోకూడా పాతపద్ధతి నేఫారెస్టు పనులను వెట్టిక్రిందచేయించటం, లంచాలు కాజేయటం దౌర్జన్యాలు సాగించటంద్వారా, గిరిజనులపై ఫారెస్టువారి దోపిడీ కొనసాగుతూనే ఉన్నది. ఈ విధానానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పేదగిరిజనులకు అండగా నిలబడి వారి అభివృద్ధికోసం పోరాడుతున్నారు. ఎన్నికలలో పేరుకు గిరిజన ప్రతినిధిని చెప్పుకొనే శ్రీమతి వాణికి గత ఎన్నికలలో ఓటు చేసిన గిరిజనులు అత్యల్పం. ఆ కక్షతోనే కమ్యూనిస్టులు అమాయకులైన గిరిజనులను రెచ్చగొడుతున్నారనే సుసుగుతో ఫారెస్టు దోపిడీదార్లకు వత్తాసుగా నిలిచారు. ఫారెస్టువారు, కమ్యూనిస్టులు దౌర్జన్యాలు చేశారంటూ అల్లికట్టుకథలతో పోలీసులపై వత్తిడితెచ్చి కేసులు పెట్టించాలని ప్రయత్నించారు.

భద్రాచలం సమీపంలో ఫారెస్టరును (ఆయన వాణీ బంధువు) వారును భద్రాచలం కమ్యూనిస్టు నాయకులు పట్టుకొనగా, కోయ స్త్రీలు కొట్టారని, అప్పిస్టంటు రేంజరు మరికో ఫారెస్టరు సాక్ష్యమని పోలీసులకు రిపోర్టు చేశారు. ఆ తేదీన, అంతకు ముందు 3 రోజులుగా కమ్యూనిస్టు నాయకులు వరద సహాయక కార్యక్రమంలో యున్నారు.

ఈ విషయాలను పోలీసులు దర్యాప్తు కూడా చేసుకున్నారు.

అయినా పోలీసులు శ్రీమతి వాణి, కాంగ్రెసు బృందం, ఫారెస్టువారి వత్తిడిపై కమ్యూనిస్టులను అరెస్టుచేసి కేసులు పెట్టారు. వాస్తవ మిలా వుండగా దొంగ సాక్షియితో ఎట్టి సంబంధం లేకపోయినా సంబంధం కలదని చెప్పి, పోలీసులు కేసులు పెట్టడానికి వెనకాడుతున్నారని గగ్గోలు పెట్టడం తగదు.

అడవి నాశనానికి అసలు కారణం ఫారెస్టువారి భాగస్వామ్యంతో శ్రీమతి వాణీ అనుచరులు చేసుకొనుపను దొంగతనంగా అమ్ముట మేనే విషయం యిక్కడి ప్రజలకు బాగా తెలుసు. భద్రాచలం తాలూకా యువజన కాంగ్రెసు కార్యదర్శినని చెప్పుకునే వ్యక్తిని, కొంగకిలపను, కమ్యూనిస్టు కార్యకర్తలు యీమధ్య నే మాడుసార్లు పట్టేయించి అసలుదొంగ లెవరో బహిర్గతం చేశారు. ఈ సందర్భంలో ఫారెస్టువారు ఆయనను కాపాడుటకు చేసిన ప్రయత్నాలుకూడా అందులో వారి భాగస్వామ్యాన్ని బయట పెట్టేవని.

గత ఎన్నికలలో ఓటమితిన్న కంగుతో ఫారెస్టు దోపిడీదార్లను బలపర్చుబూనుకుంటే, పోయిన ప్రతిష్ఠ తిరిగిరాదనే విషయాన్ని ఆమె త్వరగా గుర్తించటం మంచిది."

హిందుస్తాన్ ఎయిర్‌క్రాఫ్ ఫ్యాక్టరీకిరుమేనియానాయకులు

బెంగుళూరు, అక్టోబరు 15

రుమేనియా అధ్యక్షుడు రియోర్జి గియోర్జియూడెజ్, ప్రధానమంత్రి గియోర్జియూడెజ్ గారలు సైనూరు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, కేంద్రమంత్రి శ్రీ జగజీవన్ లాల్ బాబ్రీ ఎలతో కలసి నేటిఉదయం హిందుస్తాన్ యిర్‌క్రాఫ్ ఫ్యాక్టరీని దర్శించారు.

యూరోపు నేలు విరాళంగా ఇచ్చారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంలక్షరూపాయలు, కేంద్రప్రభుత్వం ప్రతి సంవత్సరం ఐరోపా ఉమ్మడి మార్కెట్ దేశాలు, జనవైనా, ఫిటనను వెనక్కు నెట్టివేశాయని ఈ సమీక్ష తెలియజేసింది.

1961 లో ధాన్యం ఉత్పత్తి, వాణిజ్యం, వినియోగం, ధాన్యం ధరలు మొదలైన విషయాలపై ఈ సమీక్ష జరిగింది.

సింహళ ప్రధానితో శ్రీనెహ్రూ సమావేశం

కొలంబో, అక్టోబరు 16

సింహళం, భారత దేశాల ప్రధాన మంత్రులు నిన్న కలుసుకొని దాదాపు ఒక గంటసేపు చర్చించుకొన్నారు. వారు ఏ విషయాలపై చర్చించుకొన్నారో తెలియదు. అయితే, ఇతర విషయాలతోపాటు, సింహళంలో స్థిరపడిపోయిన భారతీయుల సమస్యనుకూడా వారుచర్చించినట్లుగా ఇక్కడ విశ్వసనీయంగా తెలుస్తోంది.

సింహళ ప్రధాని కోరికపై యీ సమావేశం ఏర్పాటుచేయబడి వుంటుందని తెలుస్తోంది. సమావేశం నిన్న సాయంత్రం 'రాజభవనం'లో జరిగింది.

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండార్నాయకేతోపాటు, సింహళ గవర్నరు జనరల్ విలియమ్ గోపల్లవా ఇటీవలికరకూ ప్రధానమంత్రిగా పార్లమెంటరీ కార్యదర్శిగా పనిచేసిన ఫెలిక్స్ ఆర్. డి. బండార్నాయకే రక్షణ, విదేశాంగ శాఖల శాశ్వత కార్యదర్శి శ్రీ యస్. క్యూ. డియాస్, భారత దేశంలో సింహళ రాయబారి పర్ రిచర్డ్ అలువిహారేలు కూడా యీ చర్చల సమయంలో వున్నారు.

ఇటు ప్రధాని శ్రీ నెహ్రూతోపాటు, కాబినెట్ కార్యదర్శి శ్రీ వై. డి. గుణదేవియా, సింహళంలో భారత రాయబారి శ్రీ బి. కె. కపూర్ లుకూడా యీ చర్చల్లో పాల్గొన్నారు.

నిన్న ఉదయం వరకు తాము పెట్టే చర్చలు ఆరవలేదని, సింహళంలో తమకున్న సమస్యా పరిష్కారానికి సంతోషంగా ప్రయత్నిస్తామని శ్రీ నెహ్రూ నిన్న ఉదయం ఒక పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు.

బ్రిటిష్ ప్రధానితో రాజాజీ భేటీ

లండన్, అక్టోబరు 15

శ్రీ సి. రాజగోపాలాచారి నాయకత్వాన ముగ్గురు సభ్యులతో కూడిన గాంధీ శాంతి సంస్థ ప్రతినిధివర్గం, బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌ను యీ సాయంత్రం కలుసుకొన్నది.

ఈ సమావేశం దాదాపు అరగంట సేపు సాగింది. ఈ సందర్భంగా ప్రతినిధివర్గంవారు నిరస్త్రీకరణ సమస్యపై సాధారణ చర్చ జరిపినట్లుగా తెలుస్తోంది.

అంతకుముందు ప్రతినిధి వర్గంవారు లేబర్ పార్టీ నాయకుడు హ్యూగెయిట్ స్కిల్‌ను కలుసుకొని యీ సమస్యపై సంభాషించారు.

ప్రతినిధివర్గం వై. యం. సి. ఎ. లో, భారత విద్యార్థుల సమావేశంలోకూడా ప్రసంగించారు.

తక్షణ సమస్యలపై దేశవ్యాపితశాంతియుత సత్యాగ్రహం

గుజరాత్ ప్ర. సో. పార్టీ ప్రతిపాదన

అహమ్మదాబాద్, అక్టోబరు 15

భూమిపంపకం, ఆదాయాలలో అసమానత్వం, అధికధరలు, అవినీతి, నిరుద్యోగం మున్నగు సమస్యలపైన దేశవ్యాపిత శాంతియుత సత్యాగ్రహం చేయాలని గుజరాత్ సోషలిస్టుపార్టి బెంగుళూరులో వచ్చేనెల జరుగనున్న జాతీయసమితి సమావేశంలో ఒకతీర్మానాన్ని ప్రతిపాదించనున్నది. అవసరమైతే సహాయనిరాకరణ సత్యాగ్రహోద్యమం కూడా సాగించాలని వీరు నిర్ణయించుకున్నారు.

పరిపంట ఉత్పత్తిపై కామన్వెల్తు ఆర్థిక సంస్థ సమీక్ష

లండన్, అక్టోబరు 16

1961-62 లో భారతదేశం, పాకిస్తాన్‌లలో పరిపంట రికార్డు ఉత్పత్తి చేయగలిగాయని, జనవైనాను మినహాయించి, కామన్వెల్తు దేశాలన్నిటా 4శాతం పంట పండించని నేడిక్కడ ప్రకటించబడ్డ కామన్వెల్తు ఆర్థిక సంస్థ వార్షిక సమీక్షలో తెలుపబడింది.

కెనడా, ఆస్ట్రేలియాల గోదుమపంట దిగుమతి చేసుకోవడంలో గత సంవత్సరం ఐరోపా ఉమ్మడి మార్కెట్ దేశాలు, జనవైనా, ఫిటనను వెనక్కు నెట్టివేశాయని ఈ సమీక్ష తెలియజేసింది.

1961 లో ధాన్యం ఉత్పత్తి, వాణిజ్యం, వినియోగం, ధాన్యం ధరలు మొదలైన విషయాలపై ఈ సమీక్ష జరిగింది.

మద్రాసులో ప్రధాని నెహ్రూ

మద్రాసు అక్టోబరు 16

సింహళంనుండి న్యూఢిల్లీకి వస్తూ ప్రధాని నెహ్రూ నేడు శ్రీమతి ఇందిరాగాంధితో సహా మద్రాసు చేరుకున్నారు.

ఆయన విమానాశ్రయంలో గవర్నరే కేంద్రమంత్రి శ్రీ కృష్ణమాచారి, ముఖ్యమంత్రి కామరాజ్ రదిలయులు స్వాగతం చెప్పారు. మద్రాసులో ఒక గంట సేపు ఆగి నెహ్రూ ఢిల్లీకి బయలు దేరారు.

ఢిల్లీకి వెళ్ళేముందు పత్రికలవారితో మాట్లాడుతూ తన సింహళయాత్ర ఎంతో ఆనందకరంగా ఉందని, సింహళ ప్రజలకు, ప్రభుత్వానికి భారతదేశంపట్ల గల స్నేహాభిమానాలు మరొకసారి వ్యక్తమయ్యాయని నెహ్రూ అన్నారు.

విదేశీసేనల ప్రమాదం ఏర్పడినప్పుడు ప్రాంతంలోగాని, త్రిపుర సమస్యలలోగాని, దేశరక్షణ బాధ్యతలు స్వీకరించేందుకు సంసిద్ధత వెలిబుచ్చుతూ మద్రాసు మాజీ సైనికుల సంఘం తాము ఆమోదించిన తీర్మానప్రతిని నెహ్రూకుఅందించారు.

అంతకు ముందు కొలంబో విమానాశ్రయం వద్ద సింహళ ప్రధాని సిరిమావోకు కృతజ్ఞత చెబుతూ నెహ్రూ, తన సింహళ సందర్శన ఎంతో ఆనందకరంగా ఉన్నదనారు.

మరొకసారి సింహళంరావలసిందిగా సిరిమావో ప్రధాని నెహ్రూతో అనగా ఈ సారి భారత దేశం రావలసింది సిరిమావో అని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

సరిహద్దు వివాదాల చర్చకు మంత్రుల స్థాయిలో సమావేశం

భారత్ సూచనకు పాక్ సుముఖత

రావల్పిండి, అక్టోబరు 15

తూర్పు పాకిస్తాను, భారతదేశం మధ్యవున్న సరిహద్దులపై యేర్పడిన వివాదాలనుచర్చించడానికి సంతులస్థాయిలో సమావేశం జరగాలని భారతదేశం చేసిన ప్రతిపాదనకు పాకిస్తాన్ సుముఖమేనని విదేశాంగమంత్రిత్వశాఖ కార్యదర్శి జెడ్లోని నేడిక్కడ అన్నారు.

కాని అలాంటి సమావేశం ఉపయోగకరంగా ఉండాలంటే రెండు వైపులా సరియైన వాతావరణం ఏర్పడాలి. భారత బలగాలు దురాక్రమణ ప్రాంతంనుండి తొలగకుండా ఉన్న స్థితిలో అటువంటి వాతావరణం ఏర్పడుతుందా అని ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుందని ఆయన అన్నారు.

భారత ప్రతిపాదనపై కలిగిన మొదటి అభిప్రాయం ఇదని, మరుసటి మాత్రం కాదని ఆయన అన్నారు

ఆంధ్రనుండి ఎగుమతిచేసే పంచదారపై సెస్సు మాఫీ

ఫ్యాక్టరీ యజమానులు నష్టపడుతున్నారనే కారణంతో ప్రభుత్వ నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 15

ఆంధ్రప్రదేశ్ నుండి ఎగుమతి అవుతున్న పంచదారపై తాము విధిస్తున్న సెస్సును మాఫీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఫ్యాక్టరీ యజమానులు పంచదార ఎగుమతి వ్యాపారంలో చాలా నష్టపడుతున్నారట. ఈ నష్టం దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

(ఈ వార్త క్లుప్తంగా నిన్న ఇచ్చాం — సం)

నేటి మంత్రివర్గ సమావేశం ఈ నిర్ణయం చేసింది. దేశంనుండి ఎగుమతి అయ్యే లక్ష టన్నులలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 5,687 టన్నులు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం విధించే "సెస్సు" మూడు లక్షల రూపాయలు.

కొత్త అఖిలభారత సర్వీసులు

వైద్యం, అటవీ, విద్య, ఇంజనీరింగు ఉద్యోగులు విషయంలో ఒక అఖిలభారత స్వరూపం ఏర్పరచాలనే సమస్యను మంత్రివర్గం చర్చించింది. కాని ఎట్టి నిర్ణయమూ చేయలేదు.

గతంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఢిల్లీలో జరిపిన సమావేశం ఈ కొత్త అఖిలభారత సర్వీసులు ఏర్పరచడానికే మాత్రం ప్రాయంగా అంగీకరించింది. కాని ఇందువల్ల రాష్ట్ర ప్రభుత్వాధికారాలు కొంతవరకు కుంచింపబడుతాయని ఆంధ్ర ముఖ్యమంత్రి ఇటీవల శాసన సభలో అన్న సంగతి పాఠకులకు విదితమే.

ఎరువుల రుణాలకు ప్రభుత్వం పూచీ

రాష్ట్రానికి 1963 వ సంవత్సరానికి కావలసిన ఎరువుల సరఫరాకై ఆంధ్ర రాష్ట్ర సహకార బ్యాంకుకు స్టేట్ బ్యాంకు ఇచ్చే రుణాల విషయంలో ఒక కోటి రూపాయలవరకు పూచీపడటానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇదేవిధంగా హైదరాబాదు సహకార బ్యాంకుకు ఎరువులకై యిచ్చే అప్పుల విషయంలోకూడ స్టేట్ బ్యాంకుకు 34 లక్షలవరకు పూచీపడటానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

అమెరికాకు రష్యా నిరసన పత్రం

మాస్కో, అక్టోబరు 14

చక్కెర నొనిపోతున్న సోవియట్ నౌకను ప్యూరిటోరికో రాజధాని సాన్ జొవన్‌లో నిలిపి చక్కెరను స్వాధీనం చేసుకొన్నందుకు నిరసన తెలుపుతూ సోవియట్ యూనియన్ నేడు అమెరికాకు మరో పత్రం పంపింది. మొదటి పత్రాన్ని సెప్టెంబరు 22 న పంపింది. ఆ పత్రంలో నౌకను వెంటనే విడుదల చేయాలని, కలిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది.

అక్టోబర్ 6 న అమెరికా పంపిన సమాధానానికి తిరిగి సోవియట్ నేడు జవాబిస్తూ, చక్కెరను అక్కడి నుండి తరలిపోకుండా నిలిపినందుకు, అమెరికా చర్యను గర్హించింది. ఈ చర్య ద్వారా అమెరికా, తన జడ్జీలు సక్రమత్రులున్న సిద్ధాంతాన్ని ప్రతిష్ఠాపించుటలో జాలదని సోవియట్ చెప్పింది. ఏ మంచే చట్ట విరుద్ధమైన చర్యలకే ఈ జడ్జీలు ప్రోత్సాహిస్తారు అని తెల్పింది. ఇప్పటికైనా ఇటువంటి చర్యలు భవిష్యత్తులో జరక్కుండా అమెరికా అవసరమయిన చర్యలు తీసుకుంటుందనే ఆశిస్తున్నామని సోవియట్ తెల్పింది.

30 ఏళ్ళ క్రితం నడుపబడినతొలిరవాణా విమానం

తిరిగి తాత చోదకత్వం

కరాచీ, అక్టోబరు 15

ముప్పై ఏళ్ళ క్రితం కరాచీ నుండి ఆహ్మదాబాద్ మీదుగా బొంబాయికి తొలిరవాణా విమానాన్ని జె. ఆర్. డి. తాతా నడిపారు. 1932 అక్టోబరు 15 తేదీ ఈదినం లియోపాల్డ్ మత్ విమానాన్ని శ్రీ తాతా ఒంటరిగా నడుపుకొంటూ తీసుకొని వచ్చాడు. ఈవేళ తిరిగి అదే ప్రకారంగా అదేరూటు విమానంలో బయలుదేరాడు. అయితే ఇది రెండు గంటలు ఆలస్యంగా అహ్మదాబాద్ వస్తుందట. ఆ తరువాత బొంబాయికి వస్తుంది.

ఈ గతోత్సవ చిహ్నంగా వేసిన స్టాంపులను, పాకిస్థాన్ రక్షణ శాఖ కార్యదర్శి భారత రక్షణశాఖ కార్యదర్శికి వ్రాసిన లేఖను శ్రీ తాతా ఈ విమానంలో తీసుకొని వస్తున్నారు.

ఐరాసలో ఈగాండా చేతికి ఐరాస సభ్యత్వదేశాలసంఖ్య 110 కి పెరుగుతుంది.

పాత్రికేయుల కేంద్రకార్యవర్గ సమావేశం

హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్, అక్టోబరు 14

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగు జర్నలిస్టుల కేంద్రకార్యవర్గ సమావేశం నేడిక్కడ ప్రారంభమయింది. ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది.

కేంద్రకార్యవర్గ సభ్యులతోపాటు సమావేశంలో రాష్ట్ర సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొంటున్నారు.

పాత్రికేయులంతా ఐక్యంగా తమ సంస్థను బలపరచుకొని, కోల్కతా ప్రకటనకు కృషి చేయవలసినదిగా ప్రారంభోపన్యాసంలో అధ్యక్షులు శ్రీ ఎ. సి. బెనర్జీ విజ్ఞప్తిచేశారు.

ఇక్కడకు వచ్చిన పాత్రికేయులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి మధ్యాహ్నం తేనీటి విందు చేశారు.

జీతాలు పెంచాలని యు. పి. పాత్రికేయుల తీర్మానం

కాన్పూరు, అక్టోబరు 14

పాత్రికేయులు రెండవ వేతనాల సంఘం సూచనలను అమలుజరిపేలాగా తాత్కాలికంగా పది శాతం జీతాలు పెంచాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పాత్రికేయుల సదస్సు వాక్షిక సమావేశం ఒక తీర్మానం చేసింది.

గత ఐదు సంవత్సరాలలో ధరలు బాగా పెరిగిపోయాయని, నిర్ణీత వేతనాలు వచ్చేవారు ఆర్థికంగా తీవ్రమైన కష్టాలకు లోనవుతున్నారని వారా తీర్మానంలో అన్నారు.

అంతర్విశ్వ విద్యాలయ ఫుట్ బాల్

ఫైనల్ ఆట డ్రా

విశాఖపట్నం, అక్టోబరు 14

అఖిలభారత అంతర్విశ్వ విద్యాలయ ఫుట్ బాల్ ఆటలపోటీలో ఫైనల్ ఆటలో జాదవ్‌పూర్-మైసూరు విశ్వ విద్యాలయాలమధ్య ఆట డ్రా అయింది. ఇరుపక్షాలవారు నాల్గుగోల్లు సంపాదించుకున్నారు.

యూథాంట్‌కు బెన్ బెల్లా ఆహ్వానం

ఆల్జీర్స్, అక్టోబరు 15

ఆల్జీరియాను అధికారపూర్వకంగా దర్శించవలసినదిగా ఐరాస తాత్కాలిక కార్యదర్శి యూథాంట్‌ను ఆల్జీరియా ప్రధాని బెన్ బెల్లా ఆహ్వానించినట్లు "అల్-షాబ్" పత్రిక నేడు వ్రాసింది.

యూథాంట్ ఈ ఆహ్వానాన్ని అంగీకరించాడు వచే సంవత్సర ప్రారంభంలో వారు ఆల్జీరియా వస్తారు అని ఆ పత్రిక తెలియచేస్తున్నది.

పాత్రికేయుల సవరణ బిల్లును నిరసన

పాత్రికేయ సమాఖ్య కార్యవర్గం తీర్మానం

హైదరాబాద్, అక్టోబరు 15

పాత్రికేయుల చట్టాలకు ప్రధాన మైన మార్పులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం గత సెప్టెంబరులో లోక్‌సభలో ప్రవేశపెట్టిన పాత్రికేయుల సవరణ బిల్లును భారత పాత్రికేయుల సమాఖ్య కార్యవర్గం నేడు తీవ్రంగా విమర్శించింది.

పాత్రికేయులు చట్టాలలోని కొన్ని అవకతవకలను తొలగించడానికి, సుప్రీం కోర్టు సూచించిన స్పష్టతను మాత్రమే సవరించడానికి మాత్రమే తాము సవరణబిల్లు తీసుకొని వస్తామని ప్రభుత్వం ఢిల్లీలో జరిగిన పత్రికాపక్షిక సమావేశంలో ఇచ్చిన హామీకానికి ఇది విరుద్ధమని తీర్మానంలో విమర్శించారు.

కార్యవర్గ సమావేశానికి శ్రీ సి. సి. బెనర్జీ అధ్యక్షత వహించారు.

ఇంతేకాక, పత్రికాపక్షిక సమావేశం చేసిన నిర్ణయాలను బిల్లులో పొందుపరచలేదనీ, కొన్ని సవరణలు ఈ నిర్ణయాలకు భిన్నంగా వున్నవనీ తీర్మానంలో పేర్కొన్నారు.

వేతన సంఘంలో ఎనిమిదవ సభ్యులుగా వుండాలనే విషయం పత్రికా సమావేశంలో చర్చకు రానేలేదనీ, ఆటువంటప్పుడు రెండవ వేతన సంఘ నిర్మాణ విషయంలో ప్రభుత్వం కొత్తపద్ధతి అనుసరించడానికి నిర్ణయించడం సరికాదని కార్యవర్గం విమర్శించింది. ఈ విషయంలో ప్రభుత్వం మామూలు తేవటం వల్ల నాలా చిక్కులు ఏర్పడగలవని హెచ్చరించింది. కాబట్టి 1955 వ సంవత్సరం 45 వ చట్టంలో నిర్దేశించిన పద్ధతిలోనే రెండవ వేతన సంఘం నిర్ణయించాలని కోరింది.

పాత్రికేయుల సమాఖ్య ప్రతిపాదనలను సవరణ బిల్లులో పొందుపరచాలని ప్రభుత్వానికి కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

సైరోలిలో ఒక బస్సు 400 అడుగుల సులాంగీలో దొర్లి తొమ్మిదిమంది చనిపోయారు.

శాస్త్రీయ దృష్టి అలవర్చుకోవాలి

శాస్త్రజ్ఞులకు పండిత నెహ్రూ సలహా

కొలంబో, అక్టోబరు 15

శాస్త్రజ్ఞులు శాస్త్రీయ దృష్టిని, జిజ్ఞాసను పెంపొందింపజేయాలని, ఋజువుకానిదే శాస్త్రంపై ఆధారపడినదేనీ విశ్వసించరాదని, భారతదేశ ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ అన్నారు.

సింహళ విజ్ఞానశాస్త్ర అభివృద్ధి సంఘంలో "దేశాల అభివృద్ధిలో సైన్సు పాత్ర" అన్న విషయంపై ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు: "ఆధునిక ప్రపంచం విజ్ఞాన శాస్త్రంపై ఆధారపడిన ప్రపంచమనడంలో ఏ మాత్రమూ సందేహంలేదు. ఈ వాస్తవాన్ని విస్మరిస్తే మనకు నిలిగే లాభం ఏదీలేదు. ఈ వాస్తవాన్ని సిద్ధాంతరీత్యానూ ఆచరణ రీత్యానూ ఆమోదించినవాడే మనం లాభపడతాము.

ప్రపంచంలో చిన్న భాగం భోగభాగ్యాలతో తులతూగుతూండడం, పెద్దభాగం కటిక దారిద్ర్యంలో మునిగి ఉండడం ఎంతో కాలం సాగడానికి వీలులేదు. దీనివలన సంక్షోభం ఏర్పడుతూ ఉంది. మానవజాతి మనుగడకు శాస్త్రీయ దృక్పథం ఎంతైనా అవసరమని నా దృఢ విశ్వాసం.

మనం నిష్టపడి పనిచేయడానికి సిద్ధమయితే శాస్త్ర విజ్ఞానం మనకు కావలసిన వస్తువు లన్నింటిని సమకూరుస్తుంది. పనిచేయకుండా ఏమీ సాధించలేం. పని చేసినంతమేరకే ఏ దేశమైనా అభివృద్ధి సాధిస్తుందని మీకు జ్ఞాపకం ఉంచుకోండి.

అనేక మంచి లక్ష్యాలు, ప్రయోజనాలు కలిగినప్పటికి సైన్సు మానవుణ్ణి సమాజాన్ని ఎడుర్కొనే సైతికి, ఆధ్యాత్మిక సమస్యలను పరిష్కరించలేకపోయింది."

ఈ సందర్భంలో ఆచార్య వినోబా భావేను ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "నూతన విషయాలపై మన ఆలోచనలను మళ్ళింప చేయుటకు శక్తి గాంధీజీకివలె ఆచార్యభావేకు ఉన్నది. రాజకీయాలు, మతం పాతబడిపోయాయనీ, విజ్ఞానశాస్త్రం, ఆధ్యాత్మికత్వం నేడు అవసరమని ఆచార్యభావే ఇటీవలచెప్తున్నారు. ఇది ఆలోచింపదగ్గ విషయం. ఆయన ఆధ్యాత్మికత గురించి మాట్లాడేకంటే గాని, కర్మకాండ భాగానికి ప్రాధాన్యత ఇవ్వలేదు.

సైన్సు లేనిదే సమాజానికి భవిష్యత్తు లేదు. కాని ఇక్కడకూడా సైన్సును ఏదో ఒక ఆధ్యాత్మిక ప్రభావంద్వారా అదుపులో పెట్టితే తప్ప భవిష్యత్తు ఉండదు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈశాన్య సరిహద్దులో ప్రశాంత స్థితి

న్యూఢిల్లీ, అక్టోబరు 15

అక్టోబరు 10 వ తేదీ ఈశాన్య సరిహద్దులోని థోలా గస్తీ కేంద్ర ప్రాంతంలో భారత, చైనా సైనికుల మధ్య తీవ్రంగా కాల్పులు జరిగిన తర్వాత మళ్ళీ ఎలాంటి ఘర్షణలేకుండా పరిస్థితి ప్రశాంతంగానే వుంది.

అక్టోబరు 13 సాయంత్రం నాలుగు గంటలనుండి 15 వ తేదీ ఉదయం 7 గంటలవరకు ఎట్టి కాల్పులూ లేవని భారత దేశాంగ ప్రతినిధి ఒకరు చెప్పారు.

చైనా పుస్తకాలపై ప్రభుత్వం నిషేధం

న్యూఢిల్లీ, అక్టోబరు 15

"దేశక్షేమం, భద్రతల ప్రయోజనాలకు హానికలిగించ వీలున్న రీతిలో భారతదేశపు భౌగోళిక సమగ్రతను, సరిహద్దులను" శంకించుతున్నవనే కారణంతో భారత ప్రభుత్వం 8 పుస్తకాలను, ఒక కరపత్రాన్ని, అమెరికావారు ప్రచురించిన ఒక భూగోళ పటాన్ని నేడు నిషేధించింది.

భారత ప్రభుత్వపు నిషేధానికి గురి అయిన పుస్తకాలివి: (1) చైనా సామాన్య భూగోళం, (2) చైనా సంక్షిప్త దృశ్యాలు, (3) భారత చైనా సరిహద్దు సమస్య పత్రాలు, (4) టిబెట్‌లో బానిసలు తిరుగుబాటు, (5) భారత, చైనా సంబంధాలు ఎటుపోతున్నాయి?, (6) చిత్రాలలో చైనా ముఖ్యయాత్రా నగరాలు, (7) చైనా ప్రజా రిపబ్లిక్ జాతీయార్థికవ్యవస్థ అభివృద్ధికి మొదటి పంచవర్ష ప్రణాళిక, (8) చైనా అభివృద్ధి వెల్లువ (9) పంచశీలాలకు విజయం; (10) అమెరికాలోని షికాగోకు చెందిన ఎ. జె. నైస్ట్రామ్ అండ్ కంపెనీవారు ప్రచురించిన ప్రపంచ భూగోళపటం.

1961 లో తయారుచేసిన క్రిమినల్ లా సవరణ చట్టంక్రింద నిషేధపుటుత్తర్వులు జారీ అయినాయి. ఈ విషయం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర పాలిత ప్రాంతాలకు తెలియజేయబడింది. పై ప్రచురణల ప్రతులు వాటి అనువాదాలు, వాటిని ఉద్దేశించే పత్రాలు అన్నీ ప్రభుత్వ స్వాధీన మవుతాయి.

సరిహద్దు ఘటనల విచారణ పద్ధతి

సవరించాలన్న భారత సూచన

నేపాలులో పరిశీలన

కాఠ్మండూ, అక్టోబరు 15

భారత నేపాలు సరిహద్దులో జరిగే ఘటనలపై సంయుక్త దర్యాప్తు జరిపే పద్ధతిని మార్చాలని ఇటీవల భారతదేశం చేసిన సూచనను తాము పరిశీలిస్తున్నామని నేపాలు ప్రభుత్వం నేడు ప్రకటించింది.

రాక్సాల్ కాల్పుల ఘటనపై దర్యాప్తును భారతదేశం ప్రత్యేకంగా చేసిన అభ్యర్థనపై నేపాలు అభిప్రాయం ఏమిటో ఆ ప్రకటన సూచించలేదు.

బాల్‌గంజ్‌కు చెందిన ఒక నేపాలు అధికారిని, మరికొద్దిమంది ఉద్యోగులను రాక్సాల్‌లో భారత సైనికులు పట్టుకొని కొట్టారని నేపాలు ప్రభుత్వం సమర్పించిన ప్రకటనలో నేడు పునరుద్ఘాటించింది. ఈ ఆరోపణను భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఖండించారు.

కొచ్చిన్ నౌకా నిర్మాణ కేంద్రానికి ప్రఖ్యాత జపాన్ కంపెనీ సాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 15

కొచ్చిన్‌లో నిర్మించతలపెట్టిన రెండవ నౌకా నిర్మాణ కేంద్రానికి సహాయం చేస్తానని ప్రపంచంలో పెద్ద ఓడల నిర్మాణ కంపెనీయైన మిట్సుబిషి (జపాన్) కంపెనీ ముందుకొచ్చిందని నేడిక్కడ తెలిసింది.

పదిరోజులపాటు జపాన్‌లో పర్యటించి నేడిక్కడికి తిరిగివచ్చిన నౌకారవాణా శాఖా మంత్రి శ్రీ రాజ బహదూర్ యీ విషయాన్ని వెల్లడిస్తూ నవంబరులో ఆ జపాన్ కంపెనీ తన నిపుణులను భారతదేశానికి పంపి నిర్దిష్టమైన ప్రతిపాదనలు తయారు చేయడానికి పూనుకుంటుందని చెప్పారు.

ఈ కొచ్చిన్ పథకంకోసం అవసరమయ్యే విదేశీమారకద్రవ్యాన్ని సేకరించడంలో యీ కంపెనీ జపాన్ ప్రభుత్వం నుండి సాధ్యమైనంత హామీ ఆర్థిక సహాయాన్ని పొందడానికి ప్రయత్నిస్తుందని శ్రీ రాజబహదూర్ చెప్పారు అందులో ఇంకేమయినా మిగులు తేలితే దానిని భారత ప్రభుత్వం సద్వినియోగ పరచవలసి వుంటుందన్నారు.

రష్యానుండి డా॥ నాయుడమ్మ స్వదేశాగమనం

మద్రాసు, అక్టోబరు 15

మద్రాసులోని కేంద్ర తోళ్ల పరిశోధన సంస్థ డైరెక్టరు డా॥ వై. నాయుడమ్మ సోవియట్ యూనియన్, హంగరీలలో తన వారాలు పర్యటించి నేడిక్కడకు తిరిగి వచ్చారు.

ఆ పర్యటనలో డా॥ నాయుడమ్మ సోవియట్ యూనియన్‌లో అనేక తోళ్ళ పరిశోధనా సంస్థలను, తోళ్లను శుభ్రపరిచే కేంద్రాలను సందర్శించారు. బుడాపెస్టులో జరిగిన అంతర్జాతీయ తోళ్ళ రసాయన శాస్త్రజ్ఞుల మహాసభకు హాజరయ్యారు.

భారత - నేపాల్ సంబంధాలు

ప్రధాని నెహ్రూ వివరణ

కొలంబో, అక్టోబరు 15

ఇప్పుడు నేపాల్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించే వారికి సహకరించడం వుండడమే గాక, భారతదేశాన్ని ఊతగా చేసుకుని నేపాల్‌లో సాయుధ చర్యలు సాగించడలచే వారిని నిరోధించడంకూడా భారత ప్రభుత్వం చేస్తున్నదని భారత - నేపాల్ సంబంధాలను గురించి వివరిస్తూ ప్రధాని నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

నేపాల్‌కు సంబంధించిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ నేపాల్ అంతరంగిక పరిస్థితితో భారతదేశానికి ఏమీ సంబంధం లేదనీ, దాని విషయం నేపాలీ ప్రభుత్వమే చూచుకోవాలనీ అన్నారు.

అయితే భారతదేశం రవ్వ వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నదనే నేపాల్ రాజూ, ఆయన సలహాదారులూ నిరంతరం ఆరోపిస్తున్నారని చెప్పారు.

"నేపాలీల వైపునుండి శాంతియూత, రాజ్యాంగబద్ధ ఆందోళన జరిగితే అంతవరకు అది సాధ్యమవుతుందని రాజుతో చెప్పాము; కాని భారతదేశాన్ని ఊతగా చేసుకొని సాయుధ చర్యలు జరపడానికిగాని, భారతదేశం నుండి ఆయుధాలు పంపడానికిగాని అనుమతించమనికూడా తెలిపాము" అని అన్నారు.

సరిహద్దు వెయ్యిమైళ్ళు పొడవు వుండగా రహస్యంగా జరిగే ప్రతి దానినీ తనిఖీ చేయడం సాధ్యంకాని పని అనీ, కాని "మాకు తెలిసినంత వరకు భారత దేశంనుంచి ఏమంత పెద్దగా తీసుకుపోవడం జరగలేదు" అనీ అన్నారు.

స్వతంత్ర జీవితమో లేక పరదాస్యమో...

తేల్చుకోవాలని నేపాల్ హోంమంత్రి హెచ్చరిక

కాఠ్మండూ, అక్టోబరు 14

నేపాల్ ప్రజలు స్వతంత్రులుగా జీవించడమో లేక విదేశీయులు పాదిపాటుకు వంతపాడుతూ బ్రతకడమో- ఈ రెండింటిలో ఏదో ఒక మార్గాన్ని ఎంచుకోవలసి వున్నదని నేపాల్ ప్రభుత్వ హోంశాఖ మంత్రి శ్రీ విశ్వాంధు థాపా నేపాల్ ప్రజలను హెచ్చరించినట్లుగా నేడిక్కడ తెలియవచ్చింది.

"స్వతంత్రులుగా జీవించదలచుకున్న ప్రజలు దేశ సరిహద్దుల లోపల జీవిస్తున్నారని, పవిత్రమైన నేపాల్ రాజు నాయకత్వాన వారు ముందడుగు వేస్తూ అభివృద్ధి పథంలో పయనిస్తున్నారని, శ్రీ థాపా వక్కాణించారు.

ప్రస్తుతం శ్రీ థాపా, మంత్రి మండలి సభ్యుడైన శ్రీ వేదానంద ఝాతో కలిసి దక్షిణ నేపాల్‌లో పర్యటిస్తున్నారు. ఆయన యీ సందర్భంగా చేసిన తన ప్రసంగాలలో యీ విషయం వెల్లడించారు.

"దేశమూ, నేపాలీ ప్రజలూకూడా ప్రమాద పరిస్థితుల్లో వున్నారు. శత్రువులు నెదుర్కొనటం ధైర్య సాహసాలతోలైన నేపాలీ ప్రజల కర్తవ్యం" అన్నారు శ్రీ థాపా.

నేపాల్ - భారత దేశాలకు మధ్య యుగయుగాలుగా వస్తున్న మత, సాంస్కృతిక సంబంధాలకు విఘాతం కల్పించడానికై కొన్ని దుష్టశక్తులు చేసే ప్రయత్నాలను భారత ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలని శ్రీ వేదానంద ఝా ఈ సందర్భంగా జరిగిన ఒక బహిరంగ సభలో చెప్పారు.

ఉగాండా దరఖాస్తుకు భద్రతాసంఘం ఆమోదం

ఐరాస, అక్టోబరు 15

ఐరాసలో సభ్యురాలిగా ఉగాండాను చేర్చుకోవాలని సర్వసభ్య సమావేశానికి సిఫారసు చేస్తూ భద్రతాసంఘం నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది.

విజయవాడలో కలరా

మొత్తం 33 గురు మృతి

విజయవాడ, అక్టోబరు 15

విజయవాడలో కొత్తగా కలరా నేడు పదిమందికి తగిలింది. లోగడ తగిలిన వారిలో ఒకరు నేడు ప్రభుత్వ ఆస్పత్రిలో చనిపోయారు. దీనితో చనిపోయినవారి సంఖ్య 33.

అధికార లెక్కల ప్రకారం యింత వరకు 145 మందికి తగిలింది. ఈకొత్తగా కొత్తగా గుణదలలో ఒకరికి, కృష్ణలంకలో ఒకరికి తగిలింది. మిగిలినవారు కొత్తపేటకు చెందినవారు.

అనధికార లెక్కలప్రకారం నిన్న సాయంత్రానికి మొత్తం 250 మందికి కలరా తగలగా, ఇందులో యాభైమంది చనిపోయినట్లు తెలుస్తోంది.

మాజీ మద్రాసుమంత్రి శ్రీ కె. ఎస్. వెంకట్రామ్ విస్కోరియా లూత్రికోలేజ్‌లో చనిపోయారు.

మంగళగిరిలో జౌళి సాంకేతిక కళాశాల

ఆంధ్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం సూచనపై ప్రభుత్వ ఆలోచన

విజయవాడ, అక్టోబరు 15

గుంటూరుజిల్లా మంగళగిరిలోవచ్చే విద్యా సంవత్సరంలో జౌళి సాంకేతిక కళాశాలను ప్రారంభించాలని చేయబడిన ప్రతిపాదన ఆంధ్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

ఈ సంబంధంలో శ్రీ ప్రగడ కోటయ్య నాయకత్వాన ఆంధ్ర చేనేత కాంగ్రెసుప్రతినిధివర్గం నిన్న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి సంజీవరెడ్డిని కలుసుకొన్నది.

కళాశాలను నెలకొల్పాలని విజయవాడలోని ఆంధ్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం చేసిన ప్రతిపాదనతో శ్రీ సంజీవరెడ్డి పూర్తిగా ఏకీభవిస్తున్నారని ప్రతినిధులు అన్నారు. ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తాను తక్షణమే సాంకేతికవిద్యాడైరెక్టరును మంగళగిరిపంపి ఈ ప్రతిపాదనపై విచారణ జరిపి నివేదిక అందజేయవలసిందిగా కోరతానని అన్నట్లు వారు చెప్పారు.

13ఎకరాలభూమి, డైయ్యింగ్, కాలం డరింగ్, పరిశోధనలోసం 90 లక్షల ఖరుచుతో కట్టిన భవనాలను, యంత్రాలను కాలేజీకి యిచ్చివేయడానికి ఆంధ్ర చేనేత పారిశ్రామికుల సహకారసంఘం సంసిద్ధతను తెలిపింది. ఇదిగాక ఆంధ్ర చేనేతపారిశ్రామికుల సహకారసంఘం, గుంటూరు సహకార నూలుమిల్లు రు 2 లక్షల వరకు కాలేజీకి యిస్తామని వాగ్దానం యిచ్చారు.

కొచ్చిన్ నౌకా నిర్మాణ కేంద్రానికి ప్రఖ్యాత జపాన్ కంపెనీ సాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 15

కొచ్చిన్‌లో నిర్మించతలపెట్టిన రెండవ నౌకా నిర్మాణ కేంద్రానికి సహాయం చేస్తానని ప్రపంచంలో పెద్ద ఓడల నిర్మాణ కంపెనీయైన మిట్సుబిషి (జపాన్) కంపెనీ ముందుకొచ్చిందని నేడిక్కడ తెలిసింది.

పదిరోజులపాటు జపాన్‌లో పర్యటించి నేడిక్కడికి తిరిగివచ్చిన నౌకారవాణా శాఖా మంత్రి శ్రీ రాజ బహదూర్ యీ విషయాన్ని వెల్లడిస్తూ నవంబరులో ఆ జపాన్ కంపెనీ తన నిపుణులను భారతదేశానికి పంపి నిర్దిష్టమైన ప్రతిపాదనలు తయారు చేయడానికి పూనుకుంటుందని చెప్పారు.

ఈ కొచ్చిన్ పథకంకోసం అవసరమయ్యే విదేశీమారకద్రవ్యాన్ని సేకరించడంలో యీ కంపెనీ జపాన్ ప్రభుత్వం నుండి సాధ్యమైనంత హామీ ఆర్థిక సహాయాన్ని పొందడానికి ప్రయత్నిస్తుందని శ్రీ రాజబహదూర్ చెప్పారు అందులో ఇంకేమయినా మిగులు తేలితే దానిని భారత ప్రభుత్వం సద్వినియోగ పరచవలసి వుంటుందన్నారు.

సరిహద్దు ఘటనల విచారణ పద్ధతి

సవరించాలన్న భారత సూచన

నేపాలులో పరిశీలన

కాఠ్మండూ, అక్టోబరు 15

భారత నేపాలు సరిహద్దులో జరిగే ఘటనలపై సంయుక్త దర్యాప్తు జరిపే పద్ధతిని మార్చాలని ఇటీవల భారతదేశం చేసిన సూచనను తాము పరిశీలిస్తున్నామని నేపాలు ప్రభుత్వం నేడు ప్రకటించింది.

రాక్సాల్ కాల్పుల ఘటనపై దర్యాప్తును భారతదేశం ప్రత్యేకంగా చేసిన అభ్యర్థనపై నేపాలు అభిప్రాయం ఏమిటో ఆ ప్రకటన సూచించలేదు.

బాల్‌గంజ్‌కు చెందిన ఒక నేపాలు అధికారిని, మరికొద్దిమంది ఉద్యోగులను రాక్సాల్‌లో భారత సైనికులు పట్టుకొని కొట్టారని నేపాలు ప్రభుత్వం సమర్పించిన ప్రకటనలో నేడు పునరుద్ఘాటించింది. ఈ ఆరోపణను భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఖండించారు.

తోళ్ళ పరిశోధనా సంస్థను, తోళ్లను శుభ్రపరిచే కేంద్రాలను సందర్శించారు. బుడాపెస్టులో జరిగిన అంతర్జాతీయ తోళ్ళ రసాయన శాస్త్రజ్ఞుల మహాసభకు హాజరయ్యారు.

పత్రికేయుల కేంద్రకార్యవర్గ సమావేశం

హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్, అక్టోబరు 14

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగు జర్నలిస్టుల కేంద్రకార్యవర్గ సమావేశం నేడిక్కడ ప్రారంభమయింది. ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది.

కేంద్రకార్యవర్గ సభ్యులతోపాటు సమావేశంలో రాష్ట్ర సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొంటున్నారు.

పాత్రికేయులంతా ఐక్యంగా తమ సంస్థను బలపరచుకొని, కోల్కతా ప్రకటనకు కృషి చేయవలసినదిగా ప్రారంభోపన్యాసంలో అధ్యక్షులు శ్రీ ఎ. సి. బెనర్జీ విజ్ఞప్తిచేశారు.

ఇక్కడకు వచ్చిన పాత్రికేయులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి మధ్యాహ్నం తేనీటి విందు చేశారు.

బర్మాలో విదేశీయులచే వడ్డీవ్యాపారం నిషిద్ధం

వేలంద్వారా వడ్డీ వ్యాపార లైసెన్సుల మంజూరుకు ఏర్పాటు

రంగూన్, అక్టోబరు 15

బర్మా దేశస్థులు కానివారు ఎవరూ బర్మాలో వడ్డీ వ్యాపారం చేయరాదని నిషేధిస్తూ బర్మా విప్లవ ప్రభుత్వం ఒక కొత్త చట్టాన్ని ఆమోదించింది.

ఈ కొత్త శాసనం ప్రకారం వడ్డీ వ్యాపారం చేయదలచిన బర్మీయులకు వేలంపాటద్వారా గాని లేదా టెండర్ల ద్వారా గాని లైసెన్సులు మంజూరు చేయవచ్చు.

ఇప్పటివరకు ఎవరైనా పది రూపాయలు చెల్లించి లైసెన్సు పొంది వడ్డీ వ్యాపారం చేయడానికి సిద్ధపడేవారు. కాని యీ పద్ధతి ప్రకారం లైసెన్సు పొందిన రెట్టింపబడ్డారు, అప్పులపంపిణీలు పన్నులు, లైసెన్సు రుసుములు చెల్లిస్తూ ఎంతో వ్యయప్రయాసలకు లోనవుతూ అప్పుతుండగా పాలాన్నాన్ని పన్నాయి కొట్టుకొనడం అరకరమయినందున అంబుకు కారణంగా మారుతున్నారు.

ఈకొత్త శాసనంవల్ల అనేక సంవత్సరాలుగా బర్మాలో వడ్డీవ్యాపారం చేస్తున్న అనేకమంది భారతీయులకు దెబ్బ తగులుతుంది.

ఈ కొత్త శాసనంక్రింద త్వరలోనే నిబంధనలు తయారు చేయబడుతున్నాయి. నిబంధనలను ఉల్లంఘించిన వడ్డీ వ్యాపారిగానూ నూరు నెలల జైలుకుగాని, జరిమానాకుగాని గురి అవుతారు. అంటే లైసెన్సు రద్దు అవుతుంది. అయితే లైసెన్సు రద్దయిన 30 రోజులలోగా ఆ తరువాత విధ్వంస ప్రభుత్వానికి అప్పులు చెల్లించవచ్చు.

ఇరాక్ మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబరు 15

ఇరాక్ గూనె శాఖామంత్రి మహమ్మద్ సలామన్ ఏడు రోజులపాటు పర్యటనలో న్యూఢిల్లీలో దిగి వచ్చి చేరుకొనెను. వారు శాఖా మంత్రి శ్రీ కె. డి. మాళవీయతో కలుసుకొన్నారు. ఆ సమావేశంలో, ఇరు దేశాల వ్యాపారాన్ని, ఇరు దేశాల వ్యాపారులు కూడా కలుసుక

బంగారు, వెండి ధరలు

విజయవాడ, అక్టోబరు 16
[మధ్యాహ్నం 1 గంట]

మేలిమి పుట్టా 10 గ్రా.	రు. 120-00
మూస 10 గ్రాములు	రు. 120-00
నగలు 8 గ్రాములు	రు. 96-00
వెండి 1 కిలోగ్రాం	రు. 215-00
వెం. 10 గ్రాములు	రు. 2-25

రేడియో

గురువారం, అక్టోబరు 18
శ 1884, ఆశ్వయుజ 26

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 శుభోదయం; 6-35 భక్తిరంజని: రామదాసుకీర్తనలు; 6-55 ప్రసార తరంగిణి; 7-0 తె. వా; 7-15 సంగీత శిక్షణ; 7-30 సాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 వాద్యస్వరం; 9-0 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హైం. రిలే; 1-0 వాద్యస్వరం; 1-30 గీతిమంజరి; 1-50 తె. వా; 2-0 వాతావరణ సూచన, సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హైం. రి; 7-45 రాగం, తానం, పల్లవి (మ. రి); 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢి. రి); 8-40 గానసుధ; 9-0 ఆం వా; 9-15 ఫిల్మ్ సంగీతం; 9-30 హైం. రి; 10-30 వాతావరణ సూచన, సమాప్తి.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం. 6-30 సుప్రభాత్; 6-35 (వి. రి); 6-55 కార్యక్రమ వివరణ; 7-0 తె. వా; 7-15 (వి. రి), 7-30 సంగీత పరిచయ కార్యక్రమం; 7-45 బృందగానం; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8 30 విజయవాడ వలె, 9-0 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు: పాత - కొత్తల మేలు కలయిక ప్రసారము; 1-0 స్త్రీల కార్యక్రమం: ఉర్దు; 1-30 లలిత్ సంగీత్: కె. సురభాయి; 1-45 విరామసంగీతం; 1-50 తె. వా; 2-0 హైం బి. వలె; 2-10 ఉ. వా; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమం; 7-0 తె. వా; 7-15 మరాఠీ శ్రోతలకు; 7-30 భారతీయ సంస్కృతి - ఉత్తిరాధివారి సేవ: తిరునాళ్ళు - పండుగలు ప్రసంగం; 7-45 రాగం, తానం పల్లవి (మ. రి); 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢి రి); 8-40 విరామ సంగీతం; 8-45 మీరా భిర్వాడ్‌కర్: తు మీ; 9-0 ఆం. వా; 9-15 ఉ వా; 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం (తెలుగు); 10-30 వాతావరణ సూచన, సమాప్తి.

హైద్రాబాద్ - బి

60.12 మీ (4990 కిలోసై.)

ఉదయం: 6-30 హైం. ఎ. వలె 7-45 సమాప్తి.

8-0 హైం. ఎ. వలె; 1-0 సమాప్తి; 42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హైం. ఎ వలె, 1-0 బి. సరస్వతి: వీణ; 1-30 హైం ఎ. వలె; 2-0 వాతావరణ సూచన, 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-0 హైం. ఎ వలె; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా. 7-15 గ్రామస్థులకు; 7-30 హైం. ఎ వలె; 9-0 ఆం. వా; 9-15 లలిత్ సంగీత్; 9-30 హైం. ఎ. వలె; 10-00 వాతావరణ సూచన; సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

కుటుంబ, సామాజిక విధుల సమన్వయం

సింహళ మహిళల సభలో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగం

కొలంబో, అక్టోబరు 14

స్త్రీలు ఉద్యోగాలలో చేరి పని చేస్తూండటం వలన ఆ ఉద్యోగాలు చేయడం కాని, కుటుంబజీవితంలో కాని లేకత్తిన సమస్యలేవీ లేవని శ్రీమతి ఇందిరాగాంధి వేడిక్కడ అన్నారు. ఆమె, తన తండ్రి శ్రీ నెహ్రూతో కలిసి ఇక్కడకు వచ్చారు సింహళ యూనివర్శిటీ మహిళల సమాఖ్య సమావేశంలో మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధి ఇలా అన్నారు:

"కుటుంబ జీవితం, సమాజ జీవితం వేర్వేరని నేను అనుకోవడం లేదు. గృహిణికి, తల్లికి సంబంధించిన సమస్యలన్నీ దేశ ఆర్థిక విధానానికి సంబంధించిన సమస్యలే. దేశ ఆర్థిక విధానఫలాలను స్త్రీలు సరాసరిగా అనుభవించవలసి ఉంటుంది.

స్త్రీలు యింట్లో విధులనేగాక సామాజిక విధులనుకూడా నిర్వర్తిస్తున్నప్పుడు సమాజంలోని అందరి కోసం తాను కృషి చేస్తున్నానని తెలుసుకుంటుంది. ఇటువంటి సత్కృషి వారి వారి కుటుంబాలలోనివారిని, వ్యక్తిగత జీవితాలనుకూడా ప్రాభావితం చేస్తుంది.

భారతదేశంలో స్త్రీలు వివిధ రంగాలలో తమ వంతు పాత్రను నిర్వహిస్తున్నారు. దేశ ప్రధానిగా ఒక మహిళ ఉండే భాగ్యం భారతదేశానికి రాలేదు కాని అనేక పత్రికలలో, పరిపాలనా వ్యవహారాలలో, వైద్యశాఖ, న్యాయశాఖ, వాణిజ్య రంగాలలో అనేక మంది స్త్రీలు పనిచేస్తున్నారు. ఇటీవలి జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో ప్రభుత్వోద్యోగాలలో నేడు 4½ లక్షలమంది స్త్రీలున్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి ఇక్కడ ఉన్న బాలికా పాఠశాల, విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఆ తరవాత ఆమె కాండుకేలాలోని లంక మహిళాసమితి శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు.

ఐరాస వాయిదా

ఐరాస, అక్టోబరు 15

బుధవారం సాయంత్రంవరకు ఐరాస సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. భద్రతా సంఘం తిదితర ఐరాస ఉపసంఘాలలో ఖాళీఅయిన స్థానాలకు బుధవారం ఎన్నికలు జరుగుతాయి గురువారం ప్రసంగ వ్యవహారాలపై చర్చ ప్రారంభమౌతుంది.

60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-45 మంగళగానం; 7-0 తె. వా; 7-15 సంగీత మంజరి; 7-30 ఎమ్. రాధాకృష్ణ: వయొలిన్; 8-0 ఆం. వా. 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-0 కార్మికులకు: తమిళం; 12-30 మా పాఠశాలలకు; 1-0 కదంబం; 1-30 ఆం వా; 1-40 గీతిమంజరి; 1-50 తె.వా; 2-0 మధుర గీతం; 2-10 ఉ॥ పాఠశాలలకు; 2-40 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-0 ఆం. వా; 6-05 ప్రాంతీయ తెయిదిగళ్; 6-15 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-25 కార్యక్రమ వివరణ (తమిళం); 6-30 మీనాక్షి గోపాలకృష్ణన్; 7-0 తె. వా; 7-15 గోటువాద్యం - వయొలిన్; నిలయ విద్వాంసులు; 7-45 రాగం, తానం పల్లవి (తి. రి); 8-30 ప్రోతలు కోరిన పాటలు; 9-0 ఆం. వా; 9-25 వాద్య సంగీతం; 9-30 హైం. రి; 10-30 సమాప్తి.

నర్సరావుపేట అఖిలపక్ష సదస్సు

100 సత్యాగ్రహానికి సంసిద్ధత

నర్సరావుపేట, అక్టోబరు 12

గుంటూరు జిల్లా నర్సరావుపేట తాలూకా అఖిలపక్ష సదస్సు ఈ నెల 9 వ తేదీ నర్సరావుపేట ఏంజల్ టాకీసులో జరిగింది. 20 గ్రామాల నుండి 100 మంది రైతుకూలీ ప్రతినిధులు హాజరయ్యారు ఇందులో వివిధ ప్రజా సంఘాలవారు, యే పార్టీకి చెందనివారు వున్నారు. సభకు రావెల సిన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం. ఎల్. ఏ.) గారు అనివార్యకారణాలవల్ల రాలేదు.

సభకు తాలూకా కమ్యూనిస్టునాయకులు శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లు గారు అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కొరటాల సత్యనారాయణ (ఎం. ఎల్. ఏ) గారు సభను ప్రారంభించారు. అదనపుభూమి శిస్సు చట్టంవల్ల రైతాంగంపై ఏవిధంగా భారం పడుతుందో వివరించారు. రాష్ట్ర వ్యాపిత సత్యాగ్రహం చేయాలన్నారు. తర్వాత తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పోపూరి బ్రహ్మానందంగారు మాట్లాడారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ నర్సరావుపేట తాలూకాలో యీ చట్టంవల్ల ఎకరాకు రు 1.5 మొదలు 2.50 దాకా పన్నుపెరుగుతుందని, 5 ఎకరాల రైతుకు రు. 10 ల దాకా, 10 ఎకరాల రైతుకు రు. 20 ల దాకా అదనపు భారం పడుతుందని చెప్పారు. ఇప్పటికే సత్యాగ్రహానికి 20 గ్రామాల నుండి 100 మందికి పైగా పేర్లు యిచ్చారని, మరో 100 మందిదాకా సిద్ధమౌతున్నారని తెలియజేశారు.

నవంబరు 1 లోగా ప్రభుత్వం అదనపు శిస్సు చట్టాన్ని ఉపసంహరించకపోతే, బంజరు సమస్య పరిష్కరించకపోతే సత్యాగ్రహం చేయాడానికి సిద్ధంగా వున్నామని సభలో తీర్మానించారు.

దెందులూరులో

దెందులూరు, అక్టోబరు 8

ఏలూరు తాలూకా దెందులూరు గ్రామ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సాంఘభూతిపరుల సమావేశం శ్రీ పోకల కాశీ విశ్వనాథరావుగారి అధ్యక్షతను జరిగింది.

సమావేశానికి వచ్చిన కార్యకర్తలు సత్యాగ్రహానికి తమ సంసిద్ధతను తెలియజేశారు. కొంతమంది తమ పేర్లను యిచ్చారు. త్వరలో అఖిలపక్ష సమావేశం జరపాలని నిర్ణయించారు.

స్టయిపెండ్లు అందక విద్యార్థుల ఇక్కట్లు

భద్రాచలం, అక్టోబరు 5

భద్రాచలం బేసిక్ ట్రెయినింగ్ విద్యార్థులలో 42 మంది సీనియర్లకు 7 మాసాలనుండి 52 మంది జూనియర్లకు 8 మాసాలనుండి స్టయిపెండ్లు ఇవ్వడం లేదు. వీరు వివిధ ఏజన్సీలనుండి వచ్చి యిక్కడ హయ్యర్ గ్రేడ్ ట్రెయినింగ్ పొందుతున్నారు. స్టయిపెండ్లు లేకపోవడమే వీరి అవస్థలు చెప్పనలవి గాకున్నవి. మరి నాలుగు రోజులలో స్టయిపెండ్లు యివ్వకపోతే వీరందరూ ఎవరి గ్రామాలకు వారు వెళ్ళవలసి వస్తుంది.

శాంతిరక్షణే నేటి ముఖ్య సమస్య

బెంగుళూరుసభలో రుమేనియా అధ్యక్షుని ఉద్ఘాటన

బెంగుళూరు, అక్టోబరు 15

మన కాలంలో అత్యంత ముఖ్యమైన ప్రశ్న శాంతిరక్షణేనని రుమేనియా అధ్యక్షుడు గియోర్గి యియోడెజ్ పేడిక్కడ అన్నారు.

తన్కురు మేనియా ప్రధాని గియోర్గి మూరెర్ కు బెంగుళూరు కార్పొరేషన్ హాలు జరిపిన పౌరసన్మానానికి జవాబిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు: రుమేనియా శాంతియుత విదేశాంతర విధానాన్ని అనుసరిస్తోంది దాని ప్రకారం, సంప్రతింపుల ద్వారా వివిధాల పరిష్కారానికి దేశాల నాయకులు విజ్ఞతను, ఓపికను, పట్టుదలను ప్రదర్శించాలని మేము భావిస్తున్నాం. దేశాల మధ్య విభేదాల పరిష్కారానికి సంప్రతింపులే చక్కటి మార్గమని మా విశ్వాసం. శాంతి కాముక ప్రజలందరి ప్రయోజనాలకు ఈ మార్గం అనుగుణమైనది.

సంపూర్ణ నిరాయుధీకరణనైన, అణ్వాయుధాల వ్యాప్తి నిరోధంనైన, అణుపరీక్షల నిషేధంనైన విరాసలో సోవియటు యూనియన్ చేసిన ప్రతిపాదనలను రుమేనియా నిర్ద్వంద్వంగా బలపరుస్తోంది.

జెనీవా నిరాయుధీకరణ సభలో భారతదేశం దోహదంతో తిట్టన్ దేశాలు చేసిన ప్రతిపాదనలు సైసమస్యల పరిష్కారానికి ప్రాతిపదికగా కలవనికూడా మేము భావిస్తున్నాం.

గత కొద్ది సంవత్సరాలుగా భారతదేశం, రుమేనియాల మధ్య సహకారం పెరుగుతోంది. రెండు దేశాలమధ్య స్నేహసంబంధాలను విస్తృతం చేసే అవకాశాలు అనేకం ఉన్నాయి.

"శాంతి వర్ధిల్లుగాక" అన్న మాటలతో రుమేనియా అధ్యక్షులు తన ప్రసంగాన్ని ముగించారు.

మేయర్ శ్రీ వి. యస్. కృష్ణయ్యర్ బెంగుళూరు పౌరుల తరఫున ఇందనపు పెట్టెలను రుమేనియా అధ్యక్షప్రధానులకు బహూకరించారు.

రుమేనియా అధ్యక్షునికి వీడ్కోలు

బెంగుళూరు, అక్టోబరు 16

రుమేనియా అధ్యక్షులు, ప్రధాని వారి తిదితర సిబ్బంది, నేడు ప్రత్యేక విమానంలో ఆగ్రా వెళ్ళారు. వీరు బెంగుళూరులో రెండు రోజులపాటు వున్నారు.

మైసూరు ముఖ్యమంత్రి, బెంగుళూరు మేయర్ మున్నగువారు వీరికి వీడ్కోలు యిచ్చారు. విమానం ఎక్కే ముందు వీరికి భారతవైమానికులు సైనిక వందనం చేశారు.

కన్యాశుల్కాది గ్రంథాల హిందీ అనువాదాలు

వేల సంఖ్యలో అమ్మకం

హైదరాబాద్, అక్టోబరు 14

'మనుచరిత్ర', పోతన భాగవతంలోని 'గజేంద్రమోక్షం', గురజాడ 'కన్యాశుల్కం' హిందీలోనికి అనువదింపబడ్డాయనీ, అవి వేలసంఖ్యలో అమ్ముడుపోయాయనీ కేంద్ర సమాచార మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి వెల్లడించారు.

సంగ్రహ విజ్ఞాన కోశం తత్రీయ సంపుట ఆవిష్కరణమహోత్సవ సభలో ప్రసంగిస్తూ శ్రీ గోపాలరెడ్డి ఈ విషయం చెప్పారు.

మధ్యాహ్నం భోజనం ఉచితంగా యిస్తున్న బడిపిల్లలకు దుసులుకూడా ఉచితంగా యివ్వడానికి మదురై మున్సిపాలిటీ నిర్ణయించింది.

మందసా ఏజెన్సీలో ఇంటికొక సత్యాగ్రహి

స్త్రీలుకూడా ముందంజవేస్తున్న ఘటనలు

సోంపేట, అక్టోబరు 14

శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకా మందసా సబ్-తాలూకాలోని ఏజన్సీ ప్రాంతంలోని గ్రామాలలో యీనెల 7 వ తేదీనుండి 10 వ తేదీవరకు జిల్లా కమ్యూనిస్టు సమితి సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ పంచాది కృష్ణమూర్తి, మందసా బ్రాంచ్ కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు శ్రీ మట్టా ఉమానాథం, సోంపేట తాలూకా అఖిలపక్ష కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ హడియా నాయుడుగారు పర్యటించారు. సవర గ్రామాలలో సహా 25 గ్రామాలను చూచారు. అదనపు శిస్సు చట్టాన్ని కి వ్యతిరేకంగాను, బంజరు భూములకు పట్టాలకై సత్యాగ్రహం చేయాల్సిన అవసరం గురించి గ్రూపుసభలు జరిపి వివరించారు.

ఈప్రాంతంలో, వున్న శిస్సులు కట్టుకోలేక, కొన్ని సవరగ్రామాల భూములు వేలానుకు పెట్టారనీ, వున్న శిస్సులే కట్టుకోలేక సతమతమవుతున్న ప్రజలకు యీ పన్నులు భరించరానివనీ, అందుచేత ప్రతి గ్రామంలోను యింటికొకమనిషిని సత్యాగ్రహానికి పంపుతామనీ, ప్రజలు చేప్పి యిచ్చారు. అంతేగాకుండా ప్రతిగ్రామంలోను స్త్రీలు కొంతమంది సిద్ధపడినారు.

సర్వంపేట తాలూకా అఖిలపక్ష సదస్సు

నర్సంపేట, అక్టోబరు 13

వరంగల్లుజిల్లా నర్సంపేటతాలూకా అఖిలపక్షసదస్సు నిన్న నర్సంపేటలో శ్రీ ఎ. వెం. దేశ్వరరావు (ఎం. ఎల్. ఏ) గారి అధ్యక్షతన జరిగింది. తాలూకా నలుమూలలనుండి చేయి మందికి పైగా ప్రతినిధులు హాజరైనారు. కోయలు, లంబాడీలు, హరిజనులు, వ్యవసాయ కార్మికులు, ధనిక, మధ్య తరగతి రైతులు, చిన్న భూస్వాములు కాంగ్రెస్‌వారు, కమ్యూనిస్టులు, సోషలిస్టు పార్టీ అభిమానులు, నా నికులు, ఏ పార్టీకి చెందని అభ్యుదయవాదులు పాల్గొన్నారు.

అధ్యక్షుడు తమ అధ్యక్షోపన్యాసంలో ప్రస్తుత అదనపు భూమిశిస్సు చట్టం బిల్లు దశలో వుండగా దానిని ఉపసంహరించుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఆందోళన, ఆసెంబ్లీలో ప్రతిపక్షాలు చేసిన ప్రతిఘటన సోదాహరణంగా వివరించారు. కొత్త చట్టం ఫలితంగా తమ తాలూకాలో శిస్సులు ఏవిధంగా పెరుగుతాయో తెలియజేశారు.

పిమ్మట ప్రముఖ నాస్తికులు, పాఠాల మాదన్న పేట ప్రాజెక్టుల కార్యదర్శి శ్రీ రెడ్డి పెదవెంకటరెడ్డి గారు ప్రసంగిస్తూ, ప్రభుత్వం ఎన్నికలవగానే ఈ చట్టం తేవటంద్వారా కాంగ్రెసు సభ్యులను, వోటర్లను మోసం చేసిందన్నారు.

కాంగ్రెస్ వారు, అన్నిపక్షాల వారు సత్యాగ్రహపోరాటంలో తప్పకపాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. పేదలు ఆక్రమించుకొని సాగుచేస్తున్న భూములకు పట్టాలిచ్చేవరకు ఎవరూ బేదఖల్ కాకూడదని కోరారు.

అనంతరం నెక్కొండ పంచాయతీ సమితి అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న సమితి ఉపాధ్యక్షులు శ్రీ వంది విరారెడ్డి గారు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వ విధానం చేపలని ఇంకా పాతాళానికి త్రొక్కి, ధనికులనుఇంకా ఆకాశానికి ఎత్తే విధంగా వుంటున్నదని చెప్పారు అదనపుశిస్సు సమస్యపై, బంజరుభూముల సమస్యపై సత్యాగ్రహ సమరంలో ప్రతిగ్రామానికి 10 మందికి తగ్గకుండా పాల్గొనాలని కోరారు.

అభ్యుదయవాది శ్రీ ఉ. రాధాకిషన్ రావుగారు వ్యవసాయ జమాఖర్చులను లెక్కలతో వివరించారు. ఒక ఎకరం మాగాణి నీరాది నికరంగా మిగిలేది 14 రూపాయలేనన్నారు. ఈ భారమైనశిస్సుని భరించలేమన్నారు.

పిమ్మట నర్సంపేట బ్రాంచు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఆర్. రామంగారు మాట్లాడుతూ, ప్రజాలికలకు కావలసిన డబ్బు సేకరణకు అనేక మార్గాలు చూపెట్టినా ప్రభుత్వం అందుకు పూనుకోవడం లేదనిచెప్పారు. అదనపు శిస్సుసమస్యపై సత్యాగ్రహమే శరణ్యమన్నారు.

పిమ్మట కానాపురం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్త శ్రీ ఎస్. శంకర్ రావు అభ్యుదయవాది శ్రీ కె. దశరథ రామయ్యగార్లు పార్టీ విభేదాలుమాని ఈ సత్యాగ్రహ సమరంలో పాల్గొనవలసిన అవస్యకతను వివరించారు. ఈ విషయంలో తాము ముందుండగలమన్నారు. ప్రజలు ఆర్థికంగా విరివిగా చందాలిచ్చి తోడ్పడాలన్నారు.

చివరకు జిల్లావ్యవసాయ కార్మిక సంఘ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి శ్రీ ఓంకార్ గారు బంజరు సమస్యను, అదనపు శిస్సు సమస్యను రెంటినీ సమంగా తోడించి పోరాటం నడపవలసిన అవస్యకతను వివరించారు.

అదనపు శిస్సు చట్టాన్ని పూర్తిగా రద్దుచేయాలని, పేదల స్వాధీనంలో ఉన్న బంజర్లకు పట్టా లివ్వాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

ఎ. శ్రీ వెంకటేశ్వరరావు (ఎం. ఎల్. ఏ) అధ్యక్షులుగా 46 మందితో అఖిలపక్ష కమిటీని, ఎన్నుకొన్నారు కార్యదర్శిగా శ్రీ రెడ్డి పెదవెంకటరెడ్డి గారిని ఏర్పాటుచేశారు. అఖిలపక్ష కమిటీ సభ్యులనుండి 9 మందితో కార్యాచరణ సమితిని, దానికి కన్వీనరుగా శ్రీ యం. ఓంకార్ గారిని నియమించారు.

కో ఆపరేషన్ (జూనియర్) డిప్లొమా పరీక్షా ఫలితాలు

రాజమండ్రి, అక్టోబరు 16

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్, రాజమండ్రి వారిచే న్యూరెగ్యులేషను ప్రకారం జరుపబడిన కో-ఆపరేషన్ (జూనియర్) డిప్లొమా పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నెంబరు.

రాజమండ్రి- న్యూరెగ్యులేషన్స్

ప్రథమశ్రేణి: 2336 76 412 14 51.

ద్వితీయశ్రేణి: 2306 08 12 13 17 18 22 26 31 33 35 36 42 43 44 48 53 55 56 61 69 70 నుండి 74 79 80 86 92 409 13 18 20 23 25 46 47 48 56 57 65 74.

తృతీయశ్రేణి: 2303 04 05 09 19 20 24 7 28 30 32 34 39 45 46 47 49 50 51 52 58 60 65 66 67 68 75 77 78 81 82 84 85 89 94 98 99 402 05 07 08 11 16 17 32 33 35 37 43 49 60 66 67 69 71 72 73 76 78 79

విజయవాడ - న్యూరెగ్యులేషన్స్

ప్రథమశ్రేణి: 2486 2496 2537 45 47 48 74 90 94 97 2600 13 33 36 61 74 80

ద్వితీయశ్రేణి: 2481 84 87 88 89 90 91 92 94 95 97 99 500 02 03 04 05 07 08 09 10 11 12 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 38 39 40 41 42 43 44 46 49 50 51 52 53 54 55 56 57 నుండి 64 66 67 68 72 73 75 76 78 80 81 82 83 85 86 88 89 91 92 93 95 96 3. 99 601 02 03 05 06 07 08 09 10 నుండి 26 28 నుండి 33 34 35 37 నుండి 44 46 నుండి 60 63 నుండి 73 75 నుండి 79 81 82

తృతీయశ్రేణి: 2483 506 13 65 69 70 73 79 84 604 27 43 62

అనంతపూరు - న్యూరెగ్యులేషన్స్

ప్రథమశ్రేణి: లేదు.

ద్వితీయశ్రేణి: 2686 91 94 98 717 18 19 20 28 33 36 37 38 42 52 53 54 72 73 79 85 86 87

తృతీయశ్రేణి: 2683 84 85 87 88 89 90 93 96 701 04 07 11 12 15 27 29 35 39 43 49 51 56 62 63 64 66 67 68 69 70 71 75 76 78 80 88.

సబ్జెక్టులవారీగా న్యూరెగ్యులేషన్స్

రాజమండ్రి

కో ఆపరేషన్, హిస్టరీ, థియరీ, ప్రాక్టీసు: 2307 10 15 16 21 23 29 41 59 64 83 88 90 91 401 03 04 10 14 15 21 30 34 38 50 61 62 64 68 77 80

ఎలిమెంట్స్ ఆఫ్ రూరల్ ఎకనమిక్స్: 2383 401 62

బుక్ కీపింగ్ ఎకౌంట్స్: 2353 403 450.

విజయవాడ

కో-ఆపరేషన్, హిస్టరీ, థియరీ అండ్ ప్రాక్టీస్: 2577.

ఎలిమెంట్స్ ఆఫ్ రూరల్ ఎలిమెంట్స్: 2577.

బుక్ కీపింగ్ అండ్ ఎక్కౌంట్స్: 2577.

అనంతపూరు

కోఆపరేషన్, హిస్టరీ, థియరీ అండ్ ప్రాక్టీస్: 2710 13 21 30 81 82 83.

ఎలిమెంట్స్ ఆఫ్ రూరల్ ఎకనమిక్స్: 2692 2748.

బుక్ కీపింగ్ అండ్ అక్కౌంట్స్: 2699 2709 23 61 82 83

ఆడిటింగ్: 2758.

సప్లిమెంటరీ అభ్యర్థులు (న్యూ రెగ్యులేషన్స్)

రాజమండ్రి

అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణులు; 2792 93 98 804 06 07.

సబ్జెక్టులవారీగా

కోఆపరేటివ్ హిస్టరీ థియరీ అండ్ ప్రాక్టీస్: 2791 94 95 96 2803 05 08 09 11 12 13.

కోఆపరేటివ్ లా అండ్ అదర్ లాస్ 2819 23.

ఎలిమెంట్సు ఆఫ్ రూరల్ ఎకనమిక్స్: 2819 23

బుక్ కీపింగ్ అండ్ అక్కౌంటు: 2816 17 23

విజయవాడ

అన్ని సబ్జెక్టులలో వుత్తీర్ణులు: 2824 25 26 28 29 30 31 32 33 34 35 36

సబ్జెక్టుల వారీగా

కోఆపరేటివ్ హిస్టరీ, థియరీ అండ్ ప్రాక్టీస్: 2837

కోఆపరేటివ్ లా అండ్ అదర్ లాస్: 2838 39 43

ఎలిమెంట్స్ ఆఫ్ రూరల్ ఎకనమిక్స్: 2842

బ్యాంకింగ్: 2837 43 48

బుక్ కీపింగ్ అండ్ అక్కౌంట్: 2837 38 39 41 42 43 44

బిజినెస్ మేనేజమెంట్ అండ్ సెక్రటేరియల్: 2843.

సబ్జెక్టులవారీగా అనంతపూర్

ఎలిమెంట్స్ ఆఫ్ రూరల్ ఎకనామిక్స్: 2868 78 79 80.

బుక్ కీపింగ్ అండ్ అక్కౌంట్స్ 2816.

ఓల్డు రెగ్యులేషన్స్ సప్లిమెంటరీ అభ్యర్థులు

పార్టులవారీగా

రాజమండ్రి

పార్టు I కోఆపరేటివ్ హిస్టారికల్ జనరల్ అండ్ (ప్రిన్సిపల్స్ కోఆపరేటివ్ లా: 2889 90 91 92 93 98 2900 01 02 03 04 05 నుండి 07.

పార్టు II

ఆడిటింగ్ అండ్ బుక్ కీపింగ్: 2889 90 91 2909

విజయవాడ

పార్టు I

కో ఆపరేటివ్ హిస్టారికల్ అండ్ ప్రిన్సిపల్స్ కోఆపరేటివ్ లా: 2913 14

పార్టు II

ఆడిటింగ్ అండ్ బుక్ కీపింగ్: 2915 16 17

అనంతపూరు

పార్టు I

కో-ఆపరేటివ్ హిస్టారికల్ జనరల్ అండ్ (ప్రిన్సిపల్స్ కో-ఆపరేటివ్ లా: 2919 20 23 24 26 నుండి 29 32 నుండి 41 43.

పార్టు II

ఆడిటింగ్ అండ్ బుక్ కీపింగ్: 2919 22 44 45 47 48.

పార్టు III

బాంకింగ్ అండ్ రూరల్ ఎకనమిక్స్: 2919 20 22 49.

పాక్, భారత్‌లలో కలరా పల్లె వేలమంది మృతి

జెనీవా, అక్టోబరు 16

ఆసియా ఖండంలో రోగనిరోధక చర్యలు తీసుకొన్నప్పటికీ 1961 లో ప్రపంచంలో కలరా, ప్లేగ్, మశూచి వ్యాధులు వ్యాపించడం ఎక్కువయిందని ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక ద్వారా తెలుస్తున్నది.

కలరావల్ల ఈ సంవత్సరం చనిపోయిన 17 వేలమందిలో ఎక్కువ మంది భారత, పాకిస్తాన్ దేశాలవారు.

గల సంవత్సరం స్పెయిన్, సోవియట్ యూనియన్, బెల్జియం, బ్రిటనులలో 27 మందికి మశూచి సోకింది.

5 వ వారం

పద్మశ్రీ వారి

సిరిసంపదలు

దర్శకుడు. పి. పుల్లయ్య. B.A

ఆంధ్ర, సీడెడ్ విజయరిలీజు

వైజాం, మైసూరు ఈస్టిండియా రిలీజ్

నిర్మాత... వి. వెంకటేశ్వర్లు. B.A

VANAJA

వెండితెర నపల వెల; 0-30 న. పై. పోస్టేజి అదనం, వి. పి. లు పంపబడవు.
ప్రతులకు: స్వతంత్ర పబ్లిషర్సు, గాంధీనగరం, విజయవాడ - 3

'బాలి, బాలి, బాలీ!'

జీవన విన్నాణంలో, జీవించడంలో ప్రత్యేకతలో విశిష్టమైన వారు పంజాబీలు.
"బాంగ్రాభాన పద నృత్యంలో వారు పాల్గొంటున్నపుడు వారిని చూసి తీరాలిగాని వర్ణింప నలవికాదు. నృత్యం చేస్తూ "బాలి, బాలి, బాలీ!" అని వీరు అప్పుడప్పుడు నినాదాలు చేస్తూ వుంటారు. అంటే ఇది ముప్పటగా ఒకరి నొకరు పిలుచుకొనడమన్న మాట. జీవన విన్నాణ మెరిగిన వారికి అరవింద్ వస్త్రాలు ఎంతో ముగ్ధప్రదంగా వుండగలవు!

పాప్లిన్
మెర్సరైజ్డ్, పాన్సరైజ్డ్ కెజ్ పాప్లిన్స్ : కోల్డ్ డ్రింక్ ప్యూ మాస్టర్
మెర్సరైజ్డ్, పాన్సరైజ్డ్ రంగుల పాప్లిన్ : జూలార్డ్ : డే డ్రీమ్
లోదుస్తులు
మెర్సరైజ్డ్ లోదుస్తులు : ప్లాటినమ్ : హాప్‌హూర్ : రాజా స్పెషల్ : కాపురాత్
మెర్సరైజ్డ్ బనీ లోదుస్తులు : రాజా స్పెషల్
లాన్‌లు, ట్విల్లులు, కేంబ్రిక్స్
మెర్సరైజ్డ్ లాన్స్ : పవర్‌టెక్ 5531
మెర్సరైజ్డ్ ట్విల్ : రైట్ అప్ లెంగార్
ప్రింట్స్ : ప్రింటెడ్ లాన్స్ : వాయిల్స్ : పాప్లిన్స్
స్క్రీన్ ప్రింట్ పీలెలు
జి వోవెన్ బుట్టాస్



Arvind Quality FABRICS

అరవింద్
మిల్స్ లి. అహమ్మదాబాద్. 2

SANFORIZED

సంపాదకవర్గం: మెట్టూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కాట్రగడ్డి రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి. విశాలాంధ్రపబ్లిషర్స్ సమితికరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4